ఘనంగా బాలల దినోత్సవం

విశాలాంధ్ర-బద్వేల్ : బాలల దినోత్సవ సందర్భంగా బద్వేల్ పట్టణంలోని విశ్రాంత ఉద్యోగ సంఘ కార్యాలయంలో అధ్యక్షులు మీనాక్షి రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు మీనాక్షి రెడ్డి మాట్లాడుతూ మొట్ట మొదటి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ అని ఆయన పిల్లలు అంటే అమితమైన ప్రేమని అందుకే ఆయన జయంతి సందర్భంగా బాలల దినోత్సవం ఏర్పాటు చేయడం జరిగిందని అందు కు మనమంతా ఆయన అడుగుజాడ నడిచి బావి భారత పౌరులను మంచి దేశ పౌరులు గాలని తీర్చిదిద్దాలని ఆయన కోరారు. ఈ కార్యక్ర మంలో పెన్షన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కత్తి బ్రహ్మయ్య, కోశాధి కారి గంగన్న, ఉపాధ్యక్షులు రామసుబ్బారెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శి పిచ్చయ్య, రాఘవరెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్ పుల్లయ్య, ప్రసాద్, మహబూబ్ సాహెబ్, సూర్యనారాయణ రెడ్డి, ఎల్లారెడ్డి పాల్గొన్నారు.

అక్రమ వెంచర్ల దోపిడీపై ఆర్డీవో దృష్టిపెట్టాలి : సీపీఐ

విశాలాంధ్ర-బద్వేల్ : బద్వేల్ పట్టణంలో జరుగుతున్న ప్రభుత్వ భూముల అక్రమ రిజిస్ట్రేషన్ ను అరికట్టి అక్రమ వెంచర్లకు అడ్డుకట్ట వేసి ప్రజలను కాపాడాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ డిమాండ్ చేశారు. సోమవారం ఉదయం స్థానిక బద్వేల్ పట్టణంలోని నెల్లూరు రోడ్డు శ్రీకృష్ణ మందిరం పక్కన ప్రభుత్వ భూములలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను వారు తమ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ మాట్లాడుతూ బద్వేల్ పట్టణం దినదినాభివృద్ధి జరుగుతున్న తరుణంలో బద్వేల్ పట్టణంలోని భూములకు అమాంతంగా రెక్కలు వచ్చాయన్నారు. స్థానిక నెల్లూరు రోడ్డు అయ్యప్ప స్వామి టెంపుల్ మొదలుకొని శ్రీకృష్ణ మందిరం వెనుక వరకు ఉన్న సర్వేనెంబర్ 1156, 57 లోని ప్రభుత్వ భూములలో రోజుకో నిర్మాణం జరుగుతున్నదని, ఈ అక్రమ నిర్మాణాలపై ఆర్డిఓ ప్రత్యేకంగా దృష్టి పెట్టి సామాన్య ప్రజల ఆశలను సొమ్ము చేసుకుంటున్న భూ ఆక్రమణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుని ప్రజలను కాపాడాలని వారు కోరారు. ఈ పర్యటనలో ఏరియా కార్యదర్శి జకరయ్య, సహాయ కార్యదర్శి చంద్రమోహన్ రాజు, పట్టణ కార్యదర్శి బాలు కార్యవర్గ సభ్యులు వెంకటరమణ, నరసింహ, పివి రమణ, సంజీవ్, ఇమ్మానియేల్, పెంచలయ్య, నాగేష్ నాయకులు బాబు, నాగ సుబ్బయ్య ,సుబ్బారెడ్డి, లక్ష్మణ్, నారాయణ పాల్గొన్నారు.

కన్యతీర్థంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర- జమ్మలమడుగు రూరల్ : కార్తీక మాసం మూడవ సోమవారం సందర్భంగా జిల్లా లోని శైవక్షేత్రాలు భక్తులతో పోటెత్తాయి. కార్తీక మాసంలో శివయ్య సేవలో తరించడం ద్వారా స్వర్గప్రాప్తి కలుగుతుందని భక్తులు నమ్మకం. ఆ మేరకు కుటుంబ సమేతంగా శివాలయాలను భక్తులు సందర్శించి ఆ పరమేశ్వరున్ని భక్తిశ్రద్ధలతో పూజించారు. జమ్మలమడుగు మండలం కన్యతీర్థం లోని సుందరేశ్వర స్వామి దేవాలయంలో తెల్లవారుజామున నుంచే భక్తులు అత్యధికంగా హాజరై కార్తీక దీపాలు వెలిగించారు. పూజారి హరిహర నాథ శర్మ ఆధ్వ ర్యంలో పూజాది కైంకర్యలు అభిషేకాలు ,ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. చుట్టుపక్క గ్రామాల నుంచి కాకుండా జిల్లా నలుమూల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు మధ్యాహ్నం అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు, సాయంత్రం సాంస్కృత కార్యక్రమాలు ఏర్పాటు చేశామని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా కన్యతీర్థ దేవస్థానం కమిటీ చైర్మన్ చదిపిరాళ్ల శివనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

సకాలంలో రుణాలు చెల్లించండి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : రైతులు తాము తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి సంఘ అభివృద్ధికి తోడ్పా టును అందించాలని తిప్పలూరు సహకార పరపతి సంఘం అధ్యక్షులు ఎస్.పుల్లారెడ్డి పేర్కొన్నారు. సోమవారం 69వ సహకార వారోత్సవాలలో భాగంగా సంఘం కార్యాలయంలో జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా పుల్లారెడ్డి మాట్లాడుతూ రైతులు కొత్త రుణాలు పొందడం ద్వారా లబ్ది పొందాలని సూచించారు. ఈకార్యక్రమంలో కమలాపురం సబ్ డివిజనల్ కార్యాలయం ప్రతినిధి వెంకటసుబ్బయ్య, రాష్ట్ర మహిళా కోఆపరేటివ్ ఫైనాన్స్‌కార్పొరేషన్ డైరెక్టర్ భర్త పి.వి.సుధాకర్‌రెడ్డి, సీఈవో జీఎస్ శర్మ, సున్నపురాళ్లపల్లె సీఈఓ శ్రీకాంత్‌రెడ్డితో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

విశాలాంధ్ర-యర్రగుంట్ల : కడప మున్సిపల్ స్టేడియంలో జరిగిన అండర్-14, అండర్-17 బాలబాలికల కబడ్డీ, యోగా పోటీలలో ఎర్ర గుంట్ల బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు పలువురు ఎంపికయ్యారు. కబడ్డీ బాలుర జట్టుకు సంబంధించి పదవతరగతి విద్యార్థి మహబూబ్‌బాష, బాలికల జట్టులో పదవతరగతి విద్యార్థిని లక్ష్మీ, అండర్-14 బాలికల జట్టుకు 9వ తరగతి విద్యార్థినీలు నవ్యభారతి, స్నేహలత, 8వ తరగతి విద్యార్థిని పూజిత ఎంపికయ్యారు. అలాగే యోగ అండర్-14 బాలుర జట్టుకు 7వ తరగతి విద్యార్థి కార్తీక్, 6వ తరగతి విద్యార్థి వరుణ్, యోగ అండర్-14 బాలికల జట్టుకు 8వతరగతి విద్యార్థినీలు సున్ని, సోనీ, 6వతరగతి విద్యార్థినీలు వైష్ణవి ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయులు వి.నాగార్జునయ్య, రాజేశ్వరి తెలిపారు. రాష్ట్రస్థాయిలో పాల్గొనే క్రీడాకారులను ఉపాధ్యాయ బృందంతో పాటు ప్రధానోపాధ్యాయులు బాబురెడ్డి అభినందించారు.

బంగారు బాల్యం భవితకు అందం

విశాలాంధ్ర - పులివెందుల: బంగారు బాల్యం భవితకు అందమని రైట్స్ డైరెక్టర్ త్యాగరాజు కొనియాడారు. చైల్డ్ లైన్ దోస్తీ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన బాలల హక్కుల వారోత్సవాలను ఆయన ప్రారంభించారు ఆయన మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ కోసం రైట్స్ సంస్థ ఎంతో కృషి చేస్తుందన్నారు. ఈ వారోత్సవాలను పురస్కరించికుని తొలిరోజు ప్రభుత్వ అధికారులకు చిన్నారులు బ్యాండ్ కట్టారన్నారు. అలాగే ఈనెల 20వ తేదీ వరకు నిర్వహించునున్న కార్యక్రమాల వివరాలను ఆయన వెల్లడించారు. 15న బాలికల హక్కులు విధులు బాధ్యతలు. అలాగే 16న ప్రభుత్వ అధికారులతో చిన్నారుల ముఖాముఖి. 17న చిత్రలేఖనం పోటీలు. 20వ తేదీన విభిన్న ప్రతివావంతులకు ఆటల పోటీలు ఉంటాయని, ఈ వారోత్సవాలను జయప్రదం చేయాలని త్యాగరాజు కోరారు.

లక్ష సాధనకు ఆత్మవిశ్వాసం అవసరం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : జీవితంలో అనుకున్న లక్ష్యాన్ని సాధించాలంటే ఆత్మవిశ్వాసం ఎంతో అవసరమని ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ ఎం వివేకానంద రెడ్డి అన్నారు. స్థానిక ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యా సంస్థలలో బాలల దినోత్సవం ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ వివేకానంద రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఎలక్ట్రానిక్ వస్తువులకు బానిసలు అవుతున్నారని దీనివలన దుష్ఫలితాలు ఎక్కువగా ఉన్నాయని పిల్లలు తల్లిదండ్రులు ఈ విషయాన్ని గ్రహించాలని కోరారు. విద్యను అభ్యసించడం అంటే మార్కులు సాధించడం కాదని సమయస్ఫూర్తి చతురత నాయకత్వం లక్షణాలు అలవర్చుకోవడం అని అన్నారు బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, వక్రత పోటీలు, విజ్ఞాన ప్రదర్శన పోటీలు నిర్వహించారు. తదుపరి విద్యార్థిని విద్యార్థులకు సైన్స్ ఫెయిర్ విజేతలు విద్యార్థులకు నగదు బహుమతుల ను అందజేశారు. అటు తర్వాత సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి చివరగా పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ హరికృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ వేణుగోపాల్, డీన్ శివకుమార్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నవంబర్ 14న జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా కడప నగరం ఎన్జీఓ కాలనీ లోని "లిటిల్ ప్లానెట్" స్కూల్ యాజమాన్యం ఆహ్వానం మేరకు స్కూల్ లో జరిగిన బాలల దినోత్సవ కార్య క్రమానికి తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్. శ్రీనివాసరెడ్డి సతీమణి మాధవి ముఖ్యఅతిధి గా పాల్గొన్నారు, ముందుగా స్వతంత్రభారత మొట్టమొదటి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భవిష్యత్ తరానికి దిశా నిర్దేశకులని, ఇప్పటి నుండే మంచి సంకల్పం తో క్రమశిక్షణతో, తమ బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం క్రీడలు, వ్యాసరచనలలో, ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ఆమె మెడల్స్, ప్రసంశాపత్రాలు బహుకరించారు. తదుపరి విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి అందరిని అభినందించారు. స్కూల్ యాజమాన్యం, సిబ్బంది, రెడ్డప్పగారి మాధవిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ మహమ్మద్ షా, గురుస్వామి, కరాటే శిక్షకులు జంషేర్, సయ్యద్ నాయబ్, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా నెహ్రూ జయంతి

విశాలాంధ్ర - మైలవరం : మన దేశ మొదటి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా మండలంలో అన్ని ప్రభుత్వ, ప్రవేటు పాఠ శాలలో సోమవారం ఘనంగా నిర్వహిం చారు. విద్యార్థులకు ఆటల మరియు సాంస్కృతిక పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. మండల కేంద్రమైన మైలవరంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యా యుడు పరమేశ్వరయ్య మాట్లాడుతూ మన మొదటి ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ కి పిల్లలంటే చాలా ఇష్టమని ఆయనను పిల్లలు చాచా అని పిలిచే వారని అన్నారు . సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు కె.హరి మధుసూదనరావు మాట్లా డుతూ ఆధునిక భారత నిర్మాత, నిజమైన సామ్యవాది, పంచవర్ష ప్రణాళిక రూపకర్త, పంచశీల ద్వారా ప్రపంచ శాంతి దూత నెహ్రూ అని కొనియాడారు. ఆటల, పాటల పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశినట్లు పరమేశ్వరయ్య విలేఖరులకు తెలిపారు.

నేటి బాలలే రేపటి సమాజ నిర్దేశకులు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : నేటి బాలలే రేపటి సమాజ నిర్దేశకులని జిల్లా సమగ్ర శిక్ష పథక అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కడప నగరంలోని నగరపాలిక ప్రాథమిక పాఠశాల ఎర్రముక్కపల్లి నందు పండిట్ జవహర్లాల్ నెహ్రూ 133వ జయంతిని పురస్కరించుకొని జాతీయ బాలల దినోత్సవ కార్యక్రమానికి పిఓతో పాటు సీనియర్ సివిల్ జడ్జి కవిత ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పిఓ డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినాన్ని జాతీయ బాలల దినోత్సవంగా నిర్వహిస్తారని పిఓ తెలియజేశారు.. నెహ్రూ చిన్నపిల్లలను పూలతో పోల్చేవారని, ఆయనకు పిల్లలంటే చాలా ఇష్టం అని, అందుకే ఆయన జన్మదినాన్ని జాతీయ బాలల దినోత్సవంగా జరుపుకుంటారన్నారు. సీనియర్ సివిల్ జడ్జి కవిత మాట్లాడుతూ విద్యార్థులు అందరు చిన్నతనంలోనే పెద్ద లక్ష్యాన్ని ఏర్పరుచుకుని అందుకు అనుగుణంగా ఉన్నత స్థానాలకు చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం నెహ్రూ వేషధారణలోని విద్యార్థులను పిఓ, జడ్జి అభినందించారు. అంతకుముందు వారు నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం వివిధ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పిఓ, సీనియర్ సివిల్ జడ్జి కవిత బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ పాలెం నారాయణ, ప్రధానోపాధ్యాయుడు బాలషౌరిరెడ్డి, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు సుజాతమ్మ , ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్‌సీలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఆర్థికసాయం

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల కేంద్ర పరిధిలోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 2021-22 పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించిన పేద విద్యార్థులకు ఆర్థికసాయం ఇదే పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థి బిజివేముల రామసుబ్బారెడ్డి రైల్వేశాఖ డీఈగా పనిచేస్తు పేద విద్యార్థులను గుర్తించి ప్రతి సంవత్సరం పేద విద్యార్థులకు వారి చదువుకొరకు ఆర్థిఖ సహాయం చేశారు. అదేవిధంగా 10వ తరగతిలో మొదట వచ్చిన విద్యార్థికి రూ.2500, రెండవస్థానం వచ్చిన విద్యార్థికి రూ.2వేలు, మూడవ స్థానం వచ్చిన విద్యార్థికి రూ.1500ఆర్థిఖ సహాయం అందచేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయకుమారి, సీనియర్ గణితం ఉపాధ్యాయుడు నరసింహారెడ్డి చేతులమీదుగా పంపిణి చేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ మన పాఠశాలలో చదువుకొని పేదరికం చూసిన మన పూర్వ విద్యార్థి రామసుబ్బారెడ్డి ప్రతి సంవత్సరం విద్యార్థులకు ఆర్థికసహాయం అందించి తమ వంతు కృషి చేస్తున్నాడని అన్నారు. విద్యా ర్థులు పోటీతత్వంతో చదివి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని అన్నారు. అనంత రం బాలల దినోత్సవం సంధరర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఆంటోని రాజు, ఖాదర్‌బాష, స్వర్ణలత, ఆసిఫ్ అలి, రమణకుమార్, గాయత్రి, ప్రసన్న, చంద్రహాస్‌రెడ్డి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు సూత్రాలు అమలు: తులసిరెడ్డి

విశాలాంధ్ర-చెన్నూరు : వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో ఆరు సూత్రాల కార్యక్రమాన్ని అమలు చేస్తామని కాంగ్రెస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ నరెడ్డి తులసి రెడ్డి అన్నారు. సోమవారం చెన్నూరులో కమలాపురం అసెంబ్లీ ఇన్చార్జి పొట్టి పార్టీ చంద్రశేఖర రెడ్డి ఇంటిలో మీడియా సమావేశంలో తులసి రెడ్డి మాట్లాడుతూ ఆరు సూత్రాల కార్యక్రమం పై విస్తృత ప్రచారం చేయవలసినదిగా రాహుల్ గాంధీ సూచించారన్నారు. అవి రాష్ట్రానికి సంజీవిని లాంటి ప్రత్యేక హోదా అమలు, రాయలసీమకు, ఉత్తరాంధ్రకు బుందేల ఖండ్ తరహా ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ అమలు, కడప జిల్లాలో స్టీల్ ప్లాంటు దుగరాజపట్నం ఓడరేవు రాజధానికి నిధులు పోలవరం ప్రాజెక్టు పూర్తి విశాఖ చెన్నై పారిశ్రామిక కారిడార్ విశాఖ మెట్రో రైలు విజయవాడ మెట్రో రైలు విశాఖ రైల్వే జోన్ తదితర విభజన చట్టంలోని అన్ని అంశాల అమలు. దేశవ్యాప్తంగా మూడు లక్షల రూపాయల వరకు వ్యవసాయ రుణాల మాఫీ, 500 రూపాయలకే వంటగ్యాస్ సిలిండర్ సరఫరా, ప్రతి నిరుపేద కుటుంబానికి నెలకు 6000 రూపాయలు ఆర్థిక సహాయం, కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర ప్రగతి సాధ్యమని తులసి రెడ్డి అన్నారు. అనంతరం స్థానిక శివాలయంలో దర్శనం చేసుకున్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కమలాపురం అసెంబ్లీ ఇంచార్జ్ పొట్టిపాటి చంద్రశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ కడప జిల్లా అధ్యక్షులు నీలి శ్రీనివాసరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ గుండ్లకుంట శ్రీరాములు, కడప నగర అధ్యక్షుడు విష్ణుప్రీతం రెడ్డి, మధు రెడ్డి, చార్లెస్, ప్రసాద్ గౌడ్, ఎరికలయ్య, సూర్యుడు, నరసింహారెడ్డి, మండలాధ్యక్షుడు నాగరాజ రెడ్డి, ఉత్తన్న పాల్గొన్నారు.

సహకార బ్యాంక్ ద్వారా రైతులకు రుణాలు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండలంలోని సోమిరెడ్డిపల్లె సహకార సంఘం ద్వారా ప్రతి రైతుకు పంట రుణాలు పొందవచ్చని, అంగళ్లకు వ్యాపార నిమిత్తం తక్కువ వడ్డీతో రుణాలను సహకార బ్యాంక్ ద్వారా పొందంచ్చని సహకార సంఘం చైర్మెన్ నేలటూరు సుబ్బారెడ్డి పేర్కొన్నారు. సోమవారం 69వ అఖిలభారత సహకార వారోత్సవాల సంధర్భంగా స్థానిక సర్పంచ్ సోమిరెడ్డిపల్లె రామయ్యతో కలిసి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయంలో జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ వారోత్సవాల సంధర్భంగా తక్కువ వడ్డిలతో రుణాలు పొందవచ్చని ఇప్పటికే రైతులకు సుమారు రూ.20కోట్ల దాకా రుణాలు అందచేశామని అన్నారు. అంగళ్లకు తక్కువ వడ్డీతో అందచేశామని, రుణాలు తిరిగి చెల్లించి మల్లి రుణాలు పొందవచ్చని వారు పేర్కొన్నారు. ఈ వారోత్సవాల సంధర్భంగా 14వ తేది నుండి 20వ తేది వరకు వారోత్సవాలు నిర్వహిస్తామని అన్నారు. అంగడివారు తీసుకున్న లోన్లు 20వ తేది లోపల తక్కువ వడ్డీతో చెల్లించే సౌకర్యం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సహకారబ్యాంక్ డైరెక్టర్ లు బసిరెడ్డి బాలిరెడ్డి, పుట్టా ఓబయ్యయాదవ్, దేవినేని నాగసుబ్బారెడ్డి, పలుగురాళ్ల పల్లె వాటర్‌షెడ్ చైర్మెన్ రామకృష్ణారెడ్డి, సహకార బ్యాంక్ సీఈఓ అనిల్‌కుమార్, రామిరెడ్డి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చిల్డ్రన్స్ డే

విశాలాంధ్ర -పులివెందుల : పులివెందుల నియోజకవ్యాప్తంగా సోమవారం చిల్డ్రన్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల నాయకులు స్వచ్ఛంద సంస్థలు భారత మాజీ ప్రధాని నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్వర్గీయ జవహర్లాల్ నెహ్రూ దేశానికి అందించిన సేవలను కొనియాడారు.

వైసీపీ ఆధ్వర్యంలో: స్థానిక పాత ఎమ్మెల్యే కార్యాలయంలో వైసిపి ఆధ్వర్యం లో సోమవారం బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్ బాలల దినోత్సవం విశిష్టతలు వివరించారు. వైసీపీ విద్యార్థి విభాగం అధ్యక్షులు పోరెడ్డి జశ్వంత్ రెడ్డి వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యాలయంలో: పార్టీ కార్యాలయంలో సోమవారం ఆ పార్టీ ఇంచార్జ్ వేలూరు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో చిల్డ్రన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించాడు. అయన మాట్లాడుతూ భారతదేశ తొలి ప్రధానిగా జవహర్లాల్ నెహ్రూ దేశానికి అందించిన సేవలు అద్భుతం అన్నారు. నేటి యువత ఆయన సేవలను స్ఫూర్తిగా తీసుకొని దేశాభివృద్ధికి పాటుపడాలని ఆయన కోరారు.

గ్రంథాలయంలో: గ్రంథాలయంలో సోమవారం బాలల దినోత్సవం పురస్కరించుకుని గ్రంథాలయ వారోత్సవాలను మానవతా సంస్థ చైర్మ న్ కొండారెడ్డి ప్రారంభించారు. గ్రంథాలయాల వల్ల కలిగే ప్రయోజనాలు తదితర అంశాలను కొండారెడ్డి వివరించారు. ఈనెల 20వ తేదీ వరకు జరిగే కార్యక్రమాల వివరాలను గ్రంథాలయ అధికారి కృష్ణ కుమార్ రెడ్డి వెల్లడించారు.

రాజంపేట అసెంబ్లీ మైనార్టీ విభాగ కమిటీని ప్రకటించిన బత్యాల

విశాలాంధ్ర-సిద్దవటం : సోమవారం రాజంపేట నియోజకవర్గం సిద్దవటం మండలం మాధవరం పంచాయతీలో డాక్టర్ వీరభద్రుడు ఇంటి వద్ద రాజంపేట అసెంబ్లీ మైనార్టీ విభాగాన్ని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు ప్రకటించారు. ఈ కమిటీని 18 మందితో నియమించారు. అసెంబ్లీ అధ్యక్షుడుగా డా.నాగూరు వీరభద్రుడు, ప్రధాన కార్యదర్శిగా షేక్ ఖాదర్ బాషా, ఉపాధ్యక్షులుగా కడప బాబయ్య, పఠాన్ అష్రఫ్ అలీభాషా, షేక్ హబీబ్ సాహెబ్, అధికార ప్రతినిధులుగా మన్సూరు మహమ్మద్ అలీబాషా, పఠాన్ మస్తాన్ ఖాన్, కార్యనిర్వాహక కార్యదర్శులుగా గుర్రంపాటి షామీర్‌భాష, షేక్ కరిముల్లా, షేక్ జాకీర్ హుస్సేన్, పఠాన్ మస్తాన్‌ఖాన్, షేక్ షమీ వుల్లా, కార్యదర్శులుగా షేక్ కమాల్ బి, షేక్ ఆజాంభాష, నాగూర్ భాష, షేక్ పీరం సాబ్, షేక్ అబ్దుల్ వాహీద్., సోషల్ మీడియా కోఆర్డినే టర్గా షేక్ మహబూబ్ బాషాలను ప్రకటించారు. ఈ సందర్భంగా బత్యాల మాట్లాడుతూ కమిటీలోని ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తూ 2024లో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేసి నారా చంద్రబాబు నాయుడుని సీఎంగా చేయాలని కోరారు.

ఫిర్యాదులపై సత్వరం స్పందించి న్యాయం చేయాలి :ఎస్పీ

విశాలాంధ్ర-కడప క్రైం : జిల్లాలో బాధితులు పోలీసు శాఖకు ఇచ్చే ఫిర్యాదుల పట్ల సత్వరం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ అన్బురాజన్ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ 'స్పందన' కార్యక్రమంలో బాధితులతో స్వయంగా ముఖాముఖి మాట్లాడి, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వారి సమస్యలను తెలుసుకున్నారు. 'స్పందన' ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు.

సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్‌కు కేఎస్ఆర్ఎమ్ విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఇటీవల కెఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాలలో జేఎన్టీయూఏ అనంతపురం వారు ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్ సెలక్షన్స్ నిర్వహించగా కళాశాల నుండి వివిధ క్రీడలకు తమ కళాశాల విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ వివిఎస్ఎస్ మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని) మాట్లాడుతూ ఎంపికైన తమ కళాశాల విద్యార్థులు సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్ జేఎన్టీయూఏ కళాశాల తరపున ప్రాతినిథ్యం వహించనున్నట్లు హర్షం వ్యక్తం చేస్తూ విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఎంపికైన విద్యార్థులను జాతీయ, అంతర్జాతీ య స్థాయిలో రాణించాలని వారికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో కళాశాల కరస్పాండెంట్ ట్రెజరీ కందుల రాజేశ్వరమ్మ, ప్రధానాచార్యులు డాక్టర్ వి ఎస్ ఎస్ మూర్తి, ఫిజికల్ డైరెక్టర్ నారాయణ, వంశీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక సిఎస్ఎస్ ఆర్ ఎస్ఆర్ఆర్ ఎమ్ డిగ్రీ పి.జి కళాశాల లో బాలల దినోత్స వం నిర్వహించారు. ఐక్యూఏసి కోఆర్డినేటర్ డా. వినోద్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మన దేశంలో ప్రతి సంవత్సరం నవంబర్ 14న భారత దేశ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం రోజున ఈ ఉత్సవం జరుపుకోవడానికి కారణం నెహ్రూకు పిలల్లలతో వున్న బాంధవ్యమే అన్నారు. తెలుగు అధ్యాపకులు డా.వి.పవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పిల్లల ఎదుగుదల కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎకనామిక్స్ అధ్యాపకులు డా.ఎస్. నాగేంద్ర, ఫిజిక్స్ అధ్యాపకులు శ్రావణి, కీర్తనా, విద్యార్థులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన డీ.ఎస్.పి వెంకట శివారెడ్డి

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక పోలీస్ స్టేషన్‌కు డీఎస్పీ వెంకట శివా రెడ్డి సోమవారం కమలాపురం పోలీస్ స్టేషన్ తనిఖీలో భాగంగా పలు రికార్డులను పరిశీలించి పలు విషయాలపై ఎస్, సీఐ రవీంద్రనాథ్ రెడ్డి చర్చించిన అనంతరం పలు కేసులపై ప్రగతిపై ఆరా తీశారు. ఈ సందర్భముగా పలు చోట్ల ఏర్పాటు చేసిన సీసీ టీవీని ప్రారంభించి సీసీ కెమెరాల పనితీరును పరిశీలించి కమలాపురంలో అవసరమైన అన్ని కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రఘురామిరెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే రాచమల్లు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఇటివల మోకాలు శస్త్ర చికిత్స చేపించుకున్న మైదుకూరు ఎమ్మెల్యే రఘురామిరెడ్డిని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి పరామర్శించారు. పట్టణంలోని నెహ్రూ రోడ్డులో ఉన్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డిని స్వగృహంలో రాచమల్లు ప్రసాద్‌రెడ్డి ఆయన క్షేమ సమాచారాలను అడిగి తెలుసుకొని త్వరగా కోలుకొని ప్రజా క్షేత్రంలో పాల్గొనాలని కోరారు. అనంతరం నేడు ప్రతిష్టాత్మకంగా జరగబోయే నూతన మార్కెట్ భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రావాలని ఆయనను ఆహ్వానించారు. ఎమ్మెల్యే రాచమల్లు వెంట వైకాపా రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, జిల్లా ప్రచార కమిటి కన్వీనర్ కల్లూరు నాగేంద్రారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఇరగంరెడ్డి శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

పుస్తక పఠనం చేయాలి

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : మండలంలోని ప్రతి ఒక్క విద్యార్థినీ విద్యార్థులు, ప్రజలు లైబ్రరీకి వెళ్లే అలవాటు చేసుకోవాలని ఒంటిమిట్ట సర్పంచ్ కత్తి సుజాత అన్నారు. సోమవారం ఒంటి మిట్ట, మాధవరం గ్రంథాలయంలో గ్రంథాలయ 55వ జాతీయ వారోత్సవాలు జరిగాయి. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ కత్తిసుజాత హాజరై జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రంథాల యం సందర్శించి పుస్తక పఠనం చేస్తే విజ్ఞానం పెరుగుతుందని తద్వారా తెలివితేటలు పెరుగుతాయని ప్రతి ఒక్కరు గ్రంథాలయానికి వచ్చేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ నిర్వాహకులు ఎం.సుధాకర్, సాయి విద్యానికేతన్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : పోరుమామిళ్ల పట్టణంలోని సెయింట్ ఆంటోనీస్ స్కూల్‌లో సోమవారం బాలల దినోత్సవం వేడుకలు ప్రిన్సిపల్ సునంద రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పిల్లలు ముద్దు ముద్దుగా జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సాంస్కృతి కార్యక్రమాలు ముఖ్య ప్రదర్శనలు ఆట పోటీలను నిర్వహించారు. గెలుపొందిన చిన్నారులకు సునంద రెడ్డి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సుధీర్ రెడ్డి, నాగరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా

ఘనంగా జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: 55వ గ్రంథాలయ వారోత్సవాల సంధర్భంగా సోమవారం పుట్టపర్తి నారాయణచార్యుల వారి శాఖ గ్రంథాలయం నందు ఘనంగా బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ సంధర్భంగా జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి ముఖ్య అతిధిగా విచ్చేసి న ఎంఈఓ సావిత్రమ్మ, జింకా సుబ్రమణ్యం నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనం గా నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా ఎంఈఓ సావిత్రమ్మ మాట్లాడుతూ విధ్యార్థులు ఇంటి దగ్గర తీరిక సమయంలో సెల్‌ఫోన్లలో గేమ్స్ ఆడకుండా పుస్తకపఠనం చేయాలని తెలిపారు. విధ్యార్ధులు టెస్ట్‌బుక్స్‌తో పాటు జనరల్ నాలెడ్జ్ బుక్స్ కూడ చదవి ప్రాక్టికల్‌గా నాలెడ్జ్‌ని ఇంప్రూవ్ చేసుకోవాలన్నారు. భవిశ్యత్తులో విధ్యార్ధులు ఉన్నత స్థానానికి ఎదగాలంటే జనరల్ నాలెడ్జ్ ఎంతో అవసరం అన్నారు. జింకా సుబ్రమణ్యం మాట్లాడుతూ నెహ్రూ గారు తన బాల్య జీవింతలో ఇంటి దగ్గరే చదువుకున్నాడు, కాబట్టి నెహ్రూ తన తోటి పిల్లలతో పాటు కలిసిమెలిసి తిరిగి చదువుకొనే అవకాశం కోల్పో యారని, అందు చేత నెహ్రూకు బాల్యమన్న బాల్య జీవితం అన్న చిన్న పిల్లలు అన్న ఎంతో ఇష్టం అన్నారు. అంతేకాక ఒకానొక సంధర్భంగా ఢిల్లీ బహిరంగ సభలో అగ్ని ప్రమాదం జరిగిన సమయంలో ఒక పిల్లవాడు ఎంతో చాకచక్యంగా నెహ్రూను కాపాడారని, అప్పటి నుండి నెహ్రూకు చిన్న పిల్లల మీద మమకారం ఎక్కువైంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యుడు, రచయిత గజ్జల వెంకటేశ్వర్ రెడ్డి, జనవిజ్ఞాన వేదిక గౌరవ అధ్యక్షుడు ఆరవేటి చంద్రశేఖర్ రావు, లాయర్ జగన్మోహన్ రావు, గ్రంధాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

16 న మండల సర్వసభ్యసమావేశం

విశాలాంధ్ర -మైలవరం : మండల సర్వసభ్యసమావేశం 16 వ తేదీన బుధవారం ఉదయం 10గంటలకు మండల అధ్యక్షురాలు చేరెడ్డి సావిత్రి అధ్యక్షతన జరుగు తుందని మండల అభివృద్ధి అధికారి రామచంద్రారెడ్డి సోమవారం సాయంత్రం విలేఖరులకు తెలిపారు. మండల అధికారులు తమ శాఖలకు చెందిన పూర్తి సమాచారంతో సమావేశానికి హాజరు కావాలని సంబం ధిత అధికారులకు అధ్యక్షురాలు సావిత్రి ఆదేశాలు జారీ చేశారని ఎంపిడిఓ పేర్కొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక గీతాంజ లి హైస్కూల్‌లో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వ హించారు. బాలల దినోత్సవం సంధర్భంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన పలు పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ సంధర్భంగా గీతాం జలి హైస్కూల్ కరస్పాండెంట్ శివరామిరెడ్డి మాట్లా డుతూ నెహ్రూ పుట్టిన రోజు సంధర్భంగా పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించడమే కాకుండా హాజరైన విధ్యార్ధిని, విధ్యార్ధులకు భోజన సదుపాయాన్ని ఏర్పాటుచేసినట్లు తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులు అని, విధ్యార్ధులు చిన్న తనం నుండే క్రమశిక్షణను అలవర్చుకోవాలని అన్నారు. చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు.

రైతులకు విరివిగా రుణాలు

విశాలాంధ్ర -లింగాల : రైతుల అభ్యున్నతికి తమవంతు సహాయంగా సహకార బ్యాంకు నుంచి విరివిగా రుణాలు మంజూరు చేస్తున్నామని సహకార సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి అన్నారు.సోమవారం లింగాల సహకార సంఘంలో 69వ జాతీయ సహకార వారోత్స వాలను అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి జెండా ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ మన మొదటి ప్రధాని జవహల్ లాల్ నెహ్రు రైతుల కోసం సహకార వ్యవస్థను ఏడ్పాటు చేసారన్నారు. ప్రతి సంవత్సరం ఆయన జయంతి సందర్బంగా సహకార వారోత్సవాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సహకార సంఘం సి ఈ ఓ వినోదకుమార్ రైతులు పాల్గొన్నారు.

గ్రంధాలయాలు విజ్ఞాన బాండాగారాలు

విశాలాంధ్ర - లింగాల : గ్రంధాలయాలు విజ్ఞాన బాండాగారాలు అని ఎంఈఓ నారాయణ రెడ్డి అన్నారు. సోమవారం లింగాల గ్రంధాలయంలో 55వ గ్రంధాల య వారోత్సవాలలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మన మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రు జయంతి పురస్కరిం చుకొని గ్రంధాలయ వారోత్సవాలను నిర్వహించడం జరుగుతోందని అన్నారు. కార్యక్రమంమంలో లింగాల సొసైటీ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి లైబ్రరియన్ జయమ్మ విద్యార్థులు పాల్గొన్నారు.

కుష్ఠువ్యాధి లక్షణాలున్న వారిని గుర్తించాలి

విశాలాంధ్ర - లింగాల : కుష్ఠువ్యాధి లక్షణాలు న్నవారిని గుర్తించాలని ప్రాధమిక ఆరోగ్య వైద్యకేంద్రం వైద్యాధికారిణి సుభాషిణి అన్నారు. సోమవారం లింగాల ప్రాథమిక ఆరోగ్య వైద్యకేంద్రంలో ఆశకార్యకర్తలకు ఎల్‌సిడిసీపై ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 15నుంచి డిసెంబర్ 5 వరకు కుష్ఠు వ్యాధిపై ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించాలని పేర్కొన్నారు. కుష్ఠు వ్యాధి లక్షణాలను డీపీఎంఓ రమణారెడ్డి ఆశ కార్యకర్తలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ శివరాం, సూపర్‌వైజర్లు కుసుమకుమారి, ఆయేషాబేగం తదితరులు పాల్గొన్నారు.

వెన్నెల ప్లే పాఠశాలలో బాలల దినోత్సవం

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక వెన్నెల పాఠశాలలో ఆ పాఠశాల హెచ్ఎం అప్పాజీ ఆధ్వరంలో బాలల దినోత్సవం ఘనంగా ఏర్పాటు చేశారు. చిన్నారులకు బాలల దినోత్సవం యొక్క విశిష్టతను తెలిపారు. అంతకుముందే జోహార్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం చిన్నారులకు మిఠాయి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయురాలు తల్లితండ్రులు పాల్గొన్నారు.

విభజన హామీలను విస్మరించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

రాష్ట్ర భవిష్యత్తుపై ఏమాత్రం ఆలోచనలేని సీఎం జగన్- రహదారుల నిర్మాణం కాదు కావాల్సింది పరిశ్రమల నిర్మాణం
కడప ఉక్కు పరిశ్రమకు నిధులు కేటాయించి పనులను ప్రారంభించాలి: సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర-పెండ్లిమర్రి : విభజన చట్ట హక్కును కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరించాయని, విభజన హామీలను మరిచి రాష్ట్ర భవిష్యత్తుపై ఏమాత్రం ఆలోచన లేకుండా జగన్మోహన్‌రెడ్డి వ్యవహరిస్తున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర విమర్శించారు. సోమవారం సిపిఐ నియోజకవర్గ కౌన్సిల్ సమావేశం పెండ్లిమర్రి మండలం వెల్లటూరు గ్రామంలో జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ నరేంద్ర మోడీ విశాఖపట్నంలో భాగంగా కార్పొరేట్ కంపెనీల పెట్టుబడిదారుల వ్యాపార లావాదేవీలకు మాత్రమే అను గుణంగా రహదారులపై ఉన్న శ్రద్ధ రాష్ట్ర అభివృద్ధిపై చూపకపోవడం రాష్ట్రంలో ఏ ఒక్క పరిశ్రమకు నిధులు కేటాయించకపోవడం అత్యంత బాధా కరమన్నారు. రాష్ట్రంలో అనేక పరిశ్రమలు ప్రైవేటు కంపెనీలకు దారాదత్తం చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఓవైపు ప్రయత్నం చేస్తుంటే ప్రశ్నించే తత్వాన్ని కోల్పోయి ప్రశ్నించడం బదులు తలవంచుకు బతకడం ఈ రాష్ట్ర ప్రభుత్వానికి సిగ్గుచేటు అన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా విశాఖపట్నం రైల్వే జోన్, వెనుకబడ్డ రాయలసీమ ఉత్తరాంధ్రాలకు ప్రత్యేక ప్యాకేజీ, రాష్ట్రంలో నూతన పరిశ్రమల ఏర్పాటు, కడప జిల్లాలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం, రామాయపట్నం ఓడరేవు లాంటి అనేక శ్రీకృష్ణ కమిటీ ఇచ్చిన నివేదిక ప్రకారం విభజన హామీలను కేంద్ర ప్రభుత్వం నుండి ఏ ఒక్కటీ కూడా అమలు చేయించుకోలేనటువంటి దౌర్భాగ్య స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం మిగిలింది అన్నారు. కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమకు శంకుస్థాపన చేసి మూ దు సంవత్సరాలు అవుతున్న ఇంతవరకు నిధులు కేటాయించకపోవడం దుర్మార్గమని తక్షణం కడప స్టీల్ ప్లాంట్‌కు నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని లేకపోతే సిపిఐ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనకు సిద్ధపడుతున్నామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో కమలాపురం ఏరియా కార్యదర్శి పి చంద్రశేఖర్, ఏరియా సహాయ కార్యదర్శులు కె.ఈశ్వరయ్య, జి. నాగేశ్వరరావు, ఏరియా కార్యవర్గ సభ్యులు సుభాషిని, వెంకటరమణ, పవన్ కుమార్, వరలక్ష్మి, కల్పన, అమ్ములు, జయకుమారి, అనిత, గంగరాజు, గంగులయ్య, సుబ్బమ్మ, లక్ష్మీ భవాని పాల్గొన్నారు.

నెహ్రూ యువ కేంద్ర వ్యవస్థాపక దినోత్సవం

విశాలాంధ్ర- వల్లూరు : మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాల యంలో నెహ్రూ యువ కేంద్ర వ్యవస్థాపక దినోత్స వం సందర్భంగా నెహ్రు యువ కేంద్ర జిల్లా అధికారి కె.మణికంఠ సహకారంతో మదర్ థెరిసా సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ జూటూరు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినిలకు వ్యాసరచన పోటీలు నిర్వహించా మని పాఠశాల ప్రత్యేక అధికారిని నసీం మునిషా తెలిపారు. సోమవారం బాలల దినోత్సవం పురస్కరించుకొని నెహ్రూ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించా రు. అనంతరం వ్యాసరచన పోటీల్లో ఫలితా లను సాధించిన విద్యార్థినిలకు వల్లూరు ఏఎస్ఐ నారయణ సీల్డ్, సర్టిఫికెట్స్ అందజేశారు. మదర్ థెరిసా సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ జూటురు విజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల నందు ఉన్నత విద్యను అభ్యసించి ఆరోగ్య వంతులుగా ఉండి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని తెలియజేశారు.

వలిమా వేడుకలో మాజీ మంత్రి పీఆర్

విశాలాంధ్ర- యర్రగుంట్ల : ప్రొద్దుటూరు సమీపంలోని పెన్నానది ఒడ్డున గల రెడ్ల కల్యాణ మండపం లో జరిగిన వలిమా వివాహ వేడుకలో వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఎర్ర గుంట్లకు చెందిన మల్లెల జిలాన్‌బాష, చాంద్‌బాషల కుమారు డు, కుమార్తెల నికా వేడుక ఆదివారం ఎర్రగుంట్లలో జరిగింది. ఈ నేపథ్యంలో సోమవారం జరిగిన వలిమా వేడుకకు మాజీ మంత్రితో పాటు ఆయన సోదరుడు మాజీ ఎంపీపీ పొన్నపురెడ్డి గిరిధర్‌రెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే డా.మూలె సుధీర్‌రెడ్డి, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి, టీడీపీ మండల పర్యవేక్షకులు చదిపిరాళ్ల జయరామి రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా రామసుబ్బారెడ్డి వేడుకకు హాజరైన పలువురితో మాటామంతీ కలిపారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వారి మధ్య కొద్దిసేపు రాజకీయ చర్చ జరిగింది. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలలో నెలకొన్న అభిప్రాయాలను రామసుబ్బారెడ్డి కొంతమందిని అడిగి తెలుసుకోవడం కనిపించింది. వచ్చే ఏడాది వైసీపీ ఎమ్మెల్సీగా బాధ్యతలు చేపట్టనున్న రామసుబ్బారెడ్డిని పలువురు ముందస్తుగానే అభినందించడం కూడా కనిపించింది.

ఘనంగా వారోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధిలోని గ్రంథాల యం లో సోమవారం 55వ జాతీయ గ్రంథా లయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభమ య్యాయి. దివంగత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన పిదప గ్రంథాలయ వారోత్సవ విశిష్టతను గ్రంథాలయ రికార్డు అసిస్టెంట్ ఎన్.ఉమాదేవి వివరించారు. వారోత్సవాలలో భాగంగా పుస్తక ప్రదర్శన, గ్రంథాలయ ఉద్యమకారుల చరిత్రలను స్మరించుకోవడం, చిత్రలేఖనం,వ్యాసరచన పోటీలతో పాటు సెమినార్స్, క్విజ్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. 19వ తేదీన మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని దివంగత ప్రధాని ఇందిరాగాంధీకి ఘన నివాళులర్పించే కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సుజన్‌కుమార్, విశ్రాం త ఉపాధ్యాయులు జగన్‌మోహన్ రెడ్డితో పాటు కొట్టంబడి పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

నారా లోకేష్‌తో మేము సైతం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువ నాయ కులు నారా లోకేష్ క్షేత్ర స్థాయిలో రాష్ట్ర ప్రజల యొక్క సమస్యలను తెలిసి కొనుటకు 27 జనవరి 2023న "చిత్తూరు నుండి ఇచ్ఛా పురం "వరకు మొదలు పెట్టనున్న మహా పాదయాత్ర లో లోకేష్‌తో కలసి నడవటానికి యావత్ తెలుగుయువత సిద్దంగా వున్నామని ఈ సందర్భంగా లోకేష్‌తో జియాఉద్దీన్ అన్నారు. ఈ సందర్భంగా ముస్లిం మత సాంప్రదాయం ప్రకారం కడప మైనారిటీ నాయకులు సయ్యద్ జాఫర్ నారా లోకేష్‌కి పవిత్ర ఖురాన్ గ్రంథాన్ని బహుకరించగా, 44 వ డివిజన్ ఇంచార్జ్ ఖాజాపీర్, 30 వ డివిజన్ ఇంచార్జ్ జహీర్‌లు శాలువ, టోపిని బహుకరించారు. ఈ కార్యక్రమంలో కడప నగర మైనారిటీ యువత తాజుద్దీన్, అబ్దుల్ల్ రెహమాన్, జాకిర్‌లు కూడ పాల్గొన్నారు.

పండిట్ నెహ్రూ ఆశయాలను సాధిస్తాం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : భారత ప్రథమ ప్రధాని పండి ట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని సోమవారం కడప జిల్లా కాంగ్రెస్ కార్యా లయంలో కాంగ్రెస్ బీసీ సెల్ జిల్లా చైర్మన్ కులాయప్ప ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పండిట్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. నెహ్రూ ఆశయ సాధనకు కాంగ్రెస్ శ్రేణులు కృషి చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా చైర్మన్ నూకల చిన్న కులయప్ప, నగర అధ్యక్షుడు విష్ణు ప్రీతం రెడ్డి,సత్తార్, విజయ్ ,చార్లెస్ ఆరిఫుల్ల, ప్రసాద్ గౌడ్, అయ్యవారయ్య, సాదికల్లి, ఎరుకలయ్య, ప్రసాద్, శ్యామలాదేవి, గౌరీ, లోకేశ్వరి, సంతోషి, సూర్యుడు, ఆనంద్, పుల్లయ్య, వేణుగోపాల్, పాల్గొన్నారు.

కంటి అద్దాలు పంపిణీ

విశాలాంధ్ర- యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధిలోని 4వ వార్డు సచివాల యం లో సోమవారం భారతి సిమెంట్ పరిశ్రమ సౌజ న్యంతో అర్హులైన వారికి కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఇటీవల భారతి యాజమాన్యం ఈ సచివాల యంలో ఉచిత కంటివైద్యశిబిరం నిర్వహించిన సంగతి తెలిసిందే. ఆరోజు నిర్వహిం చిన పరీక్షలలో అవసరమైన వారికి నేడు కంటి అద్దాలను అందజేశారు. మున్సిపల్ కమీషనర్ పగడాల జగన్నాథ్ భారతి సిమెంటు యాజమాన్యాన్ని అభినందించారు. పేదల ఆరోగ్య పరిరక్షణ కోసం సిమెంటు పరిశ్రమల యాజమాన్యాలు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం హర్షనీయ మన్నారు. ఈ కార్యక్రమంలో 6వ వార్డు కౌన్సిలర్ నాగిరెడ్డి, 7వ వార్డు అధికార వైసీపీ ఇన్‌చార్జి ఎర్రంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, మున్సిపల్ ఆర్ఓ గంగిరెడ్డి, సచివాలయ అడ్మిన్ పైడికాలువ సురేంద్ర పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : బాలల దినోత్సవ సందర్భంగా అల్ ఫిఫా కేంద్రం నందు ఘనంగా నిర్వ హించడం జరిగింది మ న దేశపు ప్రధమ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టినటువంటి స్వర్గీయ జోహార్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవం నిర్వహించడం జరిగింది. చాచా నెహ్రూ చిత్రపటానికి అల్ ఫిఫా మహమ్మద్ రఫీ సామాజికవేత్త మరియు వ్యవస్థాపకులు, ప్రిన్సిపాల్ జేఆర్ పద్మజా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ పద్మజ మాట్లాడుతూ చాచా నెహ్రూ పిల్లల పట్ల ఏ విధంగా ఉండేవారు అని కొన్ని గేయాలతో పాటు వారికి వివరంగా వివరించడం జరిగింది. అలాగే వ్యవస్థాపకులు పిల్లలకు స్వీట్స్ అరటిపండ్లు బిస్కెట్లు పంచడం జరిగింది.

నాగలింగేశ్వర స్వామికి పూజలు నిర్వహించిన టీడీపీ ఇంఛార్జి

విశాలాంధ్ర-జమ్మలమడుగు: వై యస్ ఆర్ కడపజిల్లా జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని సాయి రాజేశ్వరి కాలనీలో 3వ కార్తీక సోమవారం సందర్భంగా నాగలింగేశ్వర స్వామి దేవస్థానము నందు జమ్మలమడుగు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ భూపేష్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం వారు ఏర్పాటుచేసిన వనభోజన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి భూపేష్ రెడ్డికి తీర్థ, ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాగలింగేశ్వర స్వామి దేవస్థాన కమిటీ, కిరణ్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రారంభమైన వారోత్సవాలు

విశాలాంధ్ర- కడప కలెక్టరేట్ : జిల్లా కేంద్ర గ్రంథాలయం నందు 55 వ జాతీయ గ్రంథా లయ వారోత్స వాలు ఘనంగా ప్రారంభమైనవి. ఉదయం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ యల్. ఉషరాణి జాతీయ జెండా ఆవిష్కరించి వారోత్సవాలు ప్రారంభించారు. ముఖ్య అతిథిగా డిప్యూటీ మేయర్ బి. నిత్యనంద రెడ్డి, అతిథులుగా కార్పొరేటర్లు బి.ఇ.నాగేంద్ర ప్రసాద్, కె.సూర్యనారాయణ, యం.మల్లికార్జున హాజరయ్యారు. బాలల దినోత్సవం సందర్భంగా నెహ్రు చిత్రపటం కు చైర్ పర్సన్ ఉషా రాణి, గ్రంథాలయ ఉద్యమనాయకుల చిత్రపటాలకు అతిధులు పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ ఉషారాణి మాట్లాడుతూ గ్రంథాలయాలు ప్రజలను చైత్యన వంతం చేసి స్వతంత్ర ఉద్యమం లో పాల్గొనేలా చేశాయన్నారు. జిల్లా వ్యాప్తంగా 63 గ్రంథాల యాలలో నేటి నుండి 20 తేది వరకు వారోత్సవాలు నిర్వహిస్తు న్నామన్నారు. ఈ వారం రోజుల పాటు అన్ని గ్రంథాలయాలలో విద్యార్థులకు సంబందించిన పోటీలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి బహుమతులు ఇస్తారన్నారు. జాతీయ నాయకుల వేషధారణ పోటీలకు పెద్ద ఎత్తున (80 మంది విద్యార్థులు) వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొని అతిథులను అలరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది పవన్ కుమార్, బాబ్జి, సురేష్, సుబ్రమణ్యం, జేమ్స్, నవాబ్ జాన్, ఉపాద్యాయులు, పాఠశాలల విద్యార్థులు,పాఠకులు పాల్గొన్నారు.

వైయస్సార్ బీమా కింద ఆర్థిక సహాయం

విశాలాంధ్ర చెన్నూరు: చెన్నూ రు టౌన్ బెస్త కాలనీకి చెందిన బోలా సుబ్బరా యుడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. కాగా ఈ విషయాన్ని ఏపిఎం గంగాధర్ దృష్టికి ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ తీసుకుపోగా, బోల సుబ్బరాయుడు కు వైయస్సార్ బీమా వర్తిస్తుందని ఏపిఎం గంగాధర్ తెలియజేశారు. వైయస్సార్ బీమా కింద తక్షణ సహాయం కొరకు పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మృతుడు బోలా సుబ్బరాయుడు కుమార్తెకు ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ చేతుల మీదుగా సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ బోల సుబ్బరాయుడు మంచి ఉన్నత వ్యక్తిత్వం గల వ్యక్తి, నలుగురిని ఆకట్టుకునే తనం, ఎవరికి ఇబ్బంది వచ్చినా నేనున్నాను అంటూ భరోసా ఇచ్చే మంచి మనసున్న మనిషి, బోలా సుబ్బరాయుడు అని కొనియాడారు. అలాంటి వ్యక్తి మృతి పార్టీకి తీరనిలోటు అని, ఆయన మృతి పట్ల ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని, వైఎస్ఆర్సిపి ఎప్పటికీ బోలా సుబ్బరాయుడు సేవలు మరువదని, ఆయన ఎక్కడ ఉన్న ఆయనకు శాంతి చేకూరాలని, ఆ భగవంతుని ప్రార్థిస్తున్నానని, ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిద్దిగారి వెంకటసుబ్బయ్య, బోలా సుబ్బరాయుడు, గ్రామ సచివాలయం-3 వెల్ఫేర్ చైతన్యతో పాటు బోలా కుమార్, తదితరులు పాల్గొన్నారు.

సహకార వారోత్సవాలు ప్రారంభించిన ఆప్కాబ్ చైర్మెన్

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: 69వ అఖిల భారత సహకా ర వారోత్స వాలను ఆప్కాబ్ చైర్మెన్ మల్లెల ఝాన్సీరాణి ప్రారంభించారు. 69వ సహకార వారోత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన వారోత్స వాల జెండాను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆప్కాబ్ చైర్మెన్ మల్లెల ఝాన్సీరాణి మాట్లాడుతూ సహకార వారోత్సవాలు మరియు అభివృద్ధి, భవిశ్యత్తు కార్యాచరణ గురించి ఆమె వివరిం చారు. పరస్పర సహకారంతో అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కేంద్ర సహకార బ్యాంక్‌ల ద్వారా వ్యవసాయ వస్తువులు, పాడి పరిశ్రమల రుణాలు, ఇంటి నిర్మాణం, విద్యా రుణాలు మరియు గ్రూపు సభ్యులకు రుణాలు అందించి ఆయా రంగాలు అభివృద్ధి సాధించాలన్నదే తమ అభిమతం అన్నారు. ఈ కార్యక్రమంలో సీఈఓ రాజేంద్రకుమార్, అధికారులు పాల్గొన్నారు.

కిటకిటలాడిన శివాలయాలు

విశాలాంధ్ర - వేముల : మండలంలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. కార్తీక మూడవ సోమవారం పురస్కరించుకొని భక్తులు వేకువ జామున నుంచే శివుడి దర్శనం కోసం ఆలయా లకు పోటెత్తారు. మండల పరిధిలోని నల్లచెరువు పల్లి సమీపంలో మోహనగిరిపై వెలసిన భైరవ క్షేత్రం భక్తులతో కిక్కిరిసింది. అలాగే పులివెందుల నియోజకవర్గ పరిధిలోని శైవ క్షేత్రాలన్నీ దీప కాంతులతో దేదీప్యమానంగా ప్రకాశించాయి.

నగరంలో మితిమీరుతున్న డిప్యూటీ సీఎం అనుచరుల భూకబ్జాలు: టీడీపీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలో ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా అనుచరులు, బంధువులు ఇతరుల భూముల విషయంలో దుర్మార్గం గా వ్యవరిస్తు, భూకబ్జాలు చేస్తూ, ప్రశ్నిస్తే దాడులు చేసి వారిపైనే కేసులు పెడుతున్నారని పోలీసులు అందుకు సహకరిస్తున్నారని అఖిలపక్ష నాయకులు టిడిపి రాష్ట్ర కార్యదర్శి హరి ప్రసాద్, నియోజకవర్గ ఇన్చార్జి అమీర్ బాబు నగరాధ్యక్షుడు శివకొండ రెడ్డి రాయలసీమ కమ్యునిస్టు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రవి శంకర్ రెడ్డి జనతాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్తార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అఖిల పక్షం ఆధ్వర్యంలో కడప కార్పొరేషన్ ఎదుట సోమవారం ఆందోళన నిర్వహించారు. కడప నగరంలోని టిడిపి నాయకునికి చెందిన స్థలంలో మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు వైసిపి నేతల రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం అక్రమంగా రోడ్డు వేయడం, వైసిపి నేతలు దాడి చేసినా, తిరిగి టిడిపి నేతలపై కేసు పెట్టడాన్ని నిరసిస్తూ అఖిల పక్షం ఈ నిరసన చేపట్టింది. సచివాలయం ఉద్యోగితో తప్పుడు కేసు పెట్టించిన దానిపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. టిడిపి నేత స్థలం విషయంలో కార్పొరే షన్ అధికా రులు మరో మారు సర్వే నిర్వహించి న్యాయం చేయాలని అఖిల పక్ష నేతలు డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో పోలీసులు, కార్పొరేషన్ అధికారులు వైసిపి నేతలకు మేలుచేసే విధంగా కోర్టు తీర్పుల ను, చట్టాలను కాదని వ్యవహరి స్తున్నారని టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు సుబ్బా రెడ్డి పై కేసు పెట్టారని అరెస్టు చేసి కోర్టుకు పెట్టగా ఆయనకు కోర్టు బెయిల్ ఇచ్చిందని కానీ వేధింపుల భాగంగా అతని మరో కేసు పెట్టి రిమాండ్ కు పంపించారని పేర్కొన్నారు వీరి తీరు ఇలానే ఉంటే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధమవుతామని అందుకు ప్రజలతో కలిసి ఉద్యమిస్తామని అన్నారు ధర్నా అనంతరం కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయ కులు టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు జిల్లాని భాష జిల్లా అధ్యక్షులు ఖాదర్బాషా ఉపాధ్యక్షుడు అమీర్‌భాష, పిరయ్య, రవి శంకర్ రెడ్డి, మాసాపేట శివ, ఐటిడిపి నరసింహ, అష్ఫల్, ఖాజాపిర్, అంజి, సుధాకర్ యాదవ్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర

అన్నమయ్య జిల్లా



ఫిర్యాదులపై సత్వరం స్పందించి న్యాయం చేయాలి: ఎస్పీ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: సోమవారం నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు ఐ.పీ.ఎస్ గారు 'స్పందన' కార్యక్రమంలో బాధితులతో స్వయంగా ముఖాముఖి మాట్లాడి,. 'స్పందన' ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని సంబంధిత పోలీసు అధికారులకు టెలి కాన్ఫరెన్స్ ద్వారా పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రజల యొక్క ఫిర్యాదులపై పోలీస్ అధికారులు దృష్టి సారించి,వాటిని పరిష్కరించాలని,ఏ ఒక్క ఫిర్యాదు పెండింగ్ లేకుండా నిర్ణీత కాల వ్యవధిలో పరిష్కరించేలా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. భార్యాభర్తల కేసులలో సత్వరమే స్పందించి, కౌన్సెలింగ్ నిర్వహించి, అన్ని విధాలా ప్రయత్నించి కుటుంబాన్ని చక్కదిద్దేలా వ్యవహరించాలని సూచించారు. చెడు వ్యసనాలకు బానిసై, వివాహేతర సంబంధాల కారణంగా అధిక కట్నం కోసం భార్యలను వేదిస్తున్న కేసులలో సత్వరమే స్పందించి, కౌన్సెలింగ్ నిర్వహించి, అన్ని విధాలా ప్రయత్నించి కుటుంబాన్ని చక్కదిద్దేలా వ్యవహరించాలని సూచించారు. చట్ట పరిధిలోని సమస్యలను పరిష్కరించడానికి పోలీస్ శాఖ ఎల్లవేళలా కృషి చేస్తుందని, ప్రజలు కూడా తమ సమస్యలను నేరుగా వచ్చి ఫిర్యాదు చేయలేని పరిస్థితుల్లో డయిల్ 100 కు సమాచారం చేరవేస్తే తప్పకుండా పోలీస్ శాఖ పరిష్కరిస్తుందని తెలియచేసారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమం లో "33" ఫిర్యాదులు అందాయి. ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిశీలించి సంబంధిత పోలీసు అధికారులకు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.

గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-చిట్వేలి : మండలంలోని స్థానిక శాఖా గ్రంథాలయం నందు గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా సోమవారం బాలల దినోత్సవం సందర్భంగా నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రంథాలయ వారోత్సవాలు 14తేదీ సోమవారము నుండి 20వ తేదీ ఆదివారం వరకు నిర్వహించడం జరుగుతుందని గ్రంథ పాలకుడు శ్రీనివాసులు తెలిపారు. ప్రాధమిక పాఠశాలలో వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బాలల దినోత్సవం సందర్భంగా నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి నెహ్రూ జీవిత చరిత్రను విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యయుడు రాజారాం, చిన్నబాబు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఆటపాటల నడుమ బాలల దినోత్సవం

విశాలాంధ్ర - రామసముద్రం : మాజీ భారత ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ పుట్టినరోజుని పురస్కరించుకొని మండలంలోని అన్ని ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల్లో బాలల దినోత్సవాన్ని సోమవారం ఆట,పాటల నడుమ అత్యంత ఉత్సాహంగా జరుపుకున్నారు. స్థానిక తూర్పు పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు హేమలత పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు సామాజిక స్పృహ, దేశభక్తిని పెంపొదిం చుకోవాలని సూచించారు.అనంతరం పోటీలలో నెగ్గిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయురాలు బహుమతులను అందజేశారు.

నేడు కార్తీక వనభోజన మహోత్సవం

విశాలాంధ్ర - బి.కొత్తకోట : ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఆర్యవైశ్య కమ్యూనిటీ హాలు నందు కార్తీక వన భోజనం ఏర్పాటు చేసినట్లు ఆ సంఘ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమానికి అందరూ హాజరు కావాలని వారు కోరారు.మంగళవారం జరుగు కార్యక్రమంలో ఉదయం 8 గంటలకు ఉసిరి చెట్టు, నెల్లిచెట్లు పూజ 9.30 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు,ఆటల పోటీలు అనంతరం ఆటల పోటీలు గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేయబడనున్నట్లు ఆ సంఘ నాయకులు తెలిపారు.అనంతరం సాయంత్రం నాలుగున్నర గంటలకు బంపర్ డ్రా తీసి వారిలో గెలుపు పొందిన మూడు జంటలకు తిరుమల దర్శనం కల్పిస్తామని, దర్శనం టికెట్ ఏర్పాటు చేయు అంబటి వాచ్ సుధీర్ కుమార్ తెలిపారు.

నేటి బాలాల చేతుల్లోనే రేపటి భవిషత్తు

విశాలాంధ్ర-పీలేరు: నేటి బాలాలచేతుల్లోనే రేపటి భవిషత్తుఉందని దేశానికీదిశానిర్దేశం బాలబాలికలకు దేననిబాలలదినోత్సవం సందర్భంగావిఎస్ఎన్ విద్యా సంస్థల అధినేత్రి వడ్లమూడి మాధవి పేర్కొన్నారు.స్థానిక పీలేరులోనివిఎస్ఎన్.సిద్దార్థ స్కూల్ లోగత వారం రోజులుగా విద్యార్థినీ విద్యార్థులు నిర్వహించిన ఆటల పోటీలలో విజేతలైనవారికి బహుమతులు ప్రదానం చేయడం జరిగినది.ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా మాజీ జడ్పీటీసీ, యోగ తెరపిస్టు డా.పి.వి.యెస్.లక్ష్మీ పాల్గొని బహుమతులు ప్రదానం చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో విఎస్ఎన్.విద్యాసంస్థల అధినేత్రి వడ్లమూడి మాధవి పాఠశాల సిబ్బంది నృత్య ఉపాధ్యాయురాలు పాలగిరి హరిత పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండల కేంద్రంలోని శ్రీ భుజంగేశ్వర ఆలయంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. శివాలయం కు అత్యంత ప్రీతికరమైన కార్తీకమాసం మూడవ సోమవారం ఉదయం శివాలయం కమిటీ చైర్మన్,మరియు సభ్యుల ఆధ్వర్యంలో మహిళా భక్తులు స్నానాలు ఆచరించి ఉదయాన్నే దీపాలు పెట్టి ప్రదక్షిణలు చేసి సామూహిక అభిషేకాలు చేసి భక్తిని చాటుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ వారు అన్ని ఏర్పాట్లు చేశారు.అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు.ఉచిత ప్రసాదాలు అందజేశారు.

ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - పెద్దమండ్యం : మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో సోమవారం ఘనంగా బాలల దినోత్సవ కార్యక్రమాన్ని జరుపుకున్నారు. శాంతిపిత, స్వతంత్ర సమరయోధుడు,దేశ మొదట ప్రధానమంత్రి పుట్టిన రోజును పురస్కరించుకుని చాచాజీ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇందులో భాగంగా సిద్దవరంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో ఆట పాటలతో విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

ప్రత్యక్ష నరకాన్ని చూపిస్తున్న ప్రధాన రహదారులు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండలంలో ప్రధాన రహదారులు పాదచారులకు, వాహనదారులకు ప్రత్యక్ష నరకాన్ని చూపిస్తున్నాయి.ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు రహదారులు గుంతల మయంగా మారి అధ్వానంగా తయారయ్యాయి.రహదారులలో ఎటు చూసినా అడుగుకో గుంత ఏర్పడి రాళ్ళు తేలి అత్యంత ప్రమాదకరంగా మారాయి. ఈ మార్గాలలో ప్రయాణికుల ఒళ్ళు హూనమవుతొంది.ఏ మాత్రం ఆదమరిచినా గోతుల్లో పడి గాయాలకు గురౌతున్నారు. నరకానికి నకళ్ళుగా మారిన ఈ పల్లెదారుల అభివృద్ధిని పట్టించు కోకుండా విస్మరించారు.రహదారులు పల్లె వాసుల జీవితాలను ఆర్థికంగాను, ఆరోగ్యపరంగాను అస్తవ్యస్తం చేస్తున్నాయి. రోడ్డు కష్టాలు కొనసాగక తప్పవని గ్రామీణులు నైరాశ్యంలో మునిగిపోయారు.రహదారుల మరమ్మత్తుల సమయంలో అధికారుల నిఘా లేక పోవడంతో ఆయా పనులలో నాణ్యత ప్రమాణాలు లేకుండా పోతున్నాయి. కోడూరు టౌన్ లో జాతీయ రహదారిపై గుంతలకు చేపట్టిన మరమ్మత్తులే నిదర్శనం. తారు లేచిపోయి పెద్ద పెద్ద చీలికలు ఏర్పడ్డాయి. మరి కొన్ని చోట్ల రోడ్డు భూమిలోకి కుంగడంతో లోతుగా గోతులు ఏర్పడ్డాయి. వాహనదారులు వాటిలో పడి తీవ్ర గాయాలకు గురి కావడమే కాకుండా వాహనదారుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి.దీంతో అకుటుంబాలు రోడ్డున పడుతున్నాయి.ప్రధాన మార్గం కావడంతో రాత్రి,పగలు తేడా లేకుండా వేలాది వాహనాలు ఈ మార్గాన రాకపోకలు సాగి స్తున్నారు. అక్కడక్కడ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నా అడిగే దిక్కులేకుండా పోతుంది. రహదారిపై ఉన్న గుంతలలో వర్షం నీరు నిలవడంతో గుంతలు కనిపించక వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రహదారులు బురదమయంగా మారిన రహదారులపై ప్రయాణం కష్టంగా మారిందని యజమానులు వాపోతున్నారు. ఓట్లువేసి అవస్థలు పడుతున్నామని వాహన దారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రదాన రహదారుల రూపు రేఖలు కోల్పోతున్నాయి. పల్లెల నుండి టౌన్ కు రావాలన్నా,టౌన్ నుండి పల్లెకు పోవాలన్నా నరకం అనుభవిస్తున్నారు. రహదారులు అత్యంత ఘోరంగా మారిపోయాయి. రోడ్లపైన గుంతలు ఎక్కడున్నాయో కాదు, గుంతల్లో దారి ఎక్కడుందో వెతుక్కోవాల్సినంత దుస్థితి నెలకొంది. ద్విచక్రవాహనాలు,ఆటోలు,కార్లు, ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే వారికి అందరికీ ప్రత్యక్ష నరకాన్ని చూపిస్తున్నాయి.రహదారులు పూర్తిగా గుంతల మయంగా మారి వాహనదారుల సహనానికి పరీక్ష పెడుతున్నాయి. పల్లె నుండి టౌన్ కు పోయివస్తే అదృష్టంగా భావిస్తున్నారు. ఈ రహదారులపై ప్రయాణం అంటేనే హడలిపోయే పరిస్థితులు నెలకొన్నాయి. రోడ్లు దెబ్బ తిన్న విషయాన్ని నేషనల్ హైవే అధికారుల దృష్టికి తీసుకుపోతే,మాకు సంబంధం లేదు అది ఆర్ అండ్ బి అదారులధని వారు,ఆర్ అండ్ బి అధికారులను అడిగితే మాది కాదు పంచాయితీరాజ్ కు సంబంధమని ఇలా అధికారులు ఒకరిపైన ఒకరు పొంతనలేని సమాధానాలు ఇస్తున్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి దెబ్బ తిన్న రోడ్లకు మరమ్మత్తులు చేపట్టి వాహనదారుల ప్రాణాలను కాపాడాలని వాహన దారులు కోరుతున్నారు.

విద్యార్థులు గ్రంథాలయ పఠనాన్ని అలవర్చుకోవాలి

విశాలాంధ్ర - బి కొత్తకోట : గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని గ్రంథాలయ అధి కారి తులసి నాయక్ పేర్కొన్నారు.జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ నైనార్ మధు బాల ఆదేశాల మేరకు 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సోమవారం బి.కొత్త కోట శాఖగ్రంథాలయం నందు ఘనంగా ప్రారంభమయ్యాయి.మొదటి రోజు శాఖగ్రం థాలయం నందు ముఖ్య అతిథిగా స్థానిక బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు భువనేశ్వరి హాజరై పతాకవిష్కరణ గావించి ప్రారంభించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. భువనేశ్వరి మాట్లాడుతూ ఇక్కడ వేలాది పుస్తకాలు అందుబాటులో ఉంటాయని,వీటిని చదవడం ద్వారా విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపొందించు కోవచ్చునన్నారు.ఈ గ్రంథాలయ వారోత్సవాల ను విద్యార్థులు పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు.

కుష్టు వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలి

విశాలాంధ్ర-గాలివీడు : కుష్టు వ్యాధి నిర్మూలనకు అధికారులతో పాటు ప్రజలు కృషి చేయాలని మండల వైద్యాధికారులు డాక్టర్ రాధా మాధవి, డాక్టర్ పి రఫిక్ లు పిలుపునిచ్చారు.జాతీయ కుష్టి వ్యాధి నియంత్రణ కార్యక్రమంలో భాగంగా సోమవారం గాలివీడు మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందితో మండల వైద్యాధికారులు సమావేశం నిర్వహించి కుష్టు వ్యాధి నియంత్రణపై అవగాహన కల్పించారు. ఈనెల 15వ తేదీ నుండి డిసెంబర్ 5 వరకు గ్రామాలలో ఆశ కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు సర్వే నిర్వహించి కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించి ఏఎన్ఎం లకు సమాచారం అందివ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ సుబ్బలక్ష్మి దేవి, ఎం పి హెచ్ ఈ ఓ శ్రీనివాసులు రెడ్డి, ఆరోగ్య పర్యవేక్షకులు కే మహేశ్వరరెడ్డి, రామతులసి,ఏఎన్ఎంలు సునీత, సుజాత, జ్యోతి, అయ్యవారమ్మ, ఎం ఎల్ హెచ్ పి లు కృష్ణవేణి, యాసీన్, నయాజ్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రజకులను సత్వరమే ఎస్సీ జాబితాలో చేర్చాలి

విశాలాంధ్ర - మదనపల్లె : రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని కోరుతూ శ్రీవినాయక రజక సేవా సంఘం నాయకులు సోమవారం స్పందన కార్యక్రమంలో భాగంగా మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆర్.డి.ఓను కలసి వినతిపత్రం అందజేశారు. ఈ నేపథ్యంలో రజక సంఘం నాయకులు ముసలి కుంట నాగయ్య, ముద్దిమడుగు రామ్మూర్తి, గోపాల్, ఓబుల్ రెడ్డిపల్లి నాగరాజు,పొన్నారి కిరణ్,కేశవ తది తరులు ఆర్డీఓను కలిశారు.దీనిపై రామ్మూర్తి మాట్లాడుతూ రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలనే విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వై. ఎస్.జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. రజకులపై జరుగుతున్న దాడులు అరికట్టాల ని, రజక మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు,లైగింక వేధింపులు నివారించాలని, గ్రామ బహిష్కరణలు జరగకుండ ఉండాలనే మానవత దృక్పథంతో రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు.

ఎన్‌సీసీ విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రధానం

విశాలాంధ్ర-చిట్వేలి : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ఎన్‌సిసిలో శిక్షణ పొందిన కెడెట్లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ. కృష్ణమూర్తి ఎన్‌సి సీ అధికారి పసుపుల రాజశేఖర్ అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎ. కృష్ణమూర్తి మాట్లాడుతూ ఎన్‌సిసి శిక్షణతో క్రమశిక్షణ, ఐక్యత దేశభక్తి లాంటి లక్షణాల ను పెంపొందించుకోవాలని విద్యార్థులకు తెలిపారు. ఈ నెల 6 నుండి 13 వరకు చిత్తూరులో జరిగిన తొమ్మిదవ కంబైన్డ్ వార్షిక శిక్షణా శిబిరంలో పదిమంది ఎన్‌సిసి విద్యార్థులు డ్రిల్ మ్యాప్ రీడింగ్, ఫైరింగ్ మొదలగు విభాగాలలో శిక్షణ పొంది సర్టిఫికెట్స్ పొందడం జరిగింది. వీరు పొందిన శిక్షణ ద్వారా దేశ సేవకు ఉపయోగ పడాలని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ డేవిడ్ ప్రసాద్, ఉపాధ్యాయులు, ఎన్‌సిసి విద్యార్థులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధి నిర్మూలనకు పక్కాగా సర్వే

విశాలాంధ్ర - రామాపురం : కుష్టు వ్యాధి నిర్మూలనకు ఇంటింటి సర్వే పక్కాగా నిర్వహించాలని మండల వైద్యాధికారి విజయ్ కుమార్ అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం కుష్టి వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఇంటింటి సర్వే పై ఆరోగ్య సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 13 గ్రామ పంచాయతీలలో ఇంటింటి సర్వే చేసి వ్యాధిగ్రస్తులను గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపి ఎంఓ కృష్ణారెడ్డి సిహెచ్ఓ ఎలైజర్ పిహెచ్ఎన్ విజయ్ కుమారి హెల్త్ సూపర్వైజర్లు రాఘవేంద్ర రాజు ఉమామహేశ్వరి ఏఎన్ఎంలు ఆశాలు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

విశాలాంధ్ర - రాజంపేట: పట్టణ కేంద్రంలోని పాత బస్టాండ్ కూడలిలో కార్తీక మాసం మూడవ సోమవారం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ రాజంపేట ఆధ్వర్యంలో లయన్ పెనిగలపాటి చంద్ర సహకారంతో అన్నదానం నిర్వహిం చారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ పేదలకు సహాయం చేయడంలో ఎప్పుడూ ముందుంటుందని, ముఖ్యంగా కార్తీకమాసంలో భక్తులకు ప్రజలకు అన్నదానం చేయడం చాలా శుభపరిణామమన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై సుబ్రమణ్యం రాజు, కార్యదర్శి దండే రవికుమార్, రీజన్ చైర్మన్ అబ్దుల్లా, లయన్స్ క్లబ్ నాయకులు మద్యపట్ల రామకృష్ణ నాయుడు, ఏ వెంకటసుబ్బయ్య, టి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం

విశాలాంధ్ర - మదనపల్లె : నేటి బాలలే రేపటి నవ సమాజ నిర్మాతలని అపుస్మా అన్నమయ్య జిల్లా అధ్యక్షులు మరియు సెవెన్ హిల్స్ స్కూల్ కరెస్పాండంట్ రఘునాథ రెడ్డి అన్నారు.సోమవారం స్థానిక పాఠశాల ప్రాంగణంలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధులు,భారతదేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని చిన్నారులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో భాగంగా విద్యార్థులకు సింగింగ్,వ్యాస రచన,వకృత్వ పోటీలు,కబడ్డీ,లెమన్ స్పూన్,పరుగు పందెం తదితర పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమ తులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయురాలు సరోజ మ్మ, విజయలక్ష్మి, నిరూప, ప్రసన్న లక్ష్మి, అమీనా,కళ్యాణి, భాను,మల్లికా, సరస్వతి,సుమలత విద్యార్థులు పాల్గొన్నారు.

బాల్యం దేవుడిచ్చిన వరం

విశాలాంధ్ర - రాజంపేట: బాల్యం దేవుడిచ్చిన వరమని లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ రాజంపేట శాఖ అసిస్టెంట్ మేనేజర్ ప్రభు కుమార్ అన్నారు. సోమవారం భారతదేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ 133వ జయంతి సందర్భంగా పట్టణ కేంద్రంలోని మన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ముందుగా పండిట్ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ విద్యార్థులు చిన్నతనం నుండి క్రమశిక్షణ అరవర్చు కుంటే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చునారు. ఈ కార్యక్రమంలో భాగంగానే ప్రతిభ గల విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పరిమళ, మునెయ్య, అసిస్టెంట్ ఆఫీసర్ జగదీశ్వర్ రెడ్డి,ఓబులేసు,ఆకృత ప్రతాప్,సూర్య ప్రతాప్,మనోహర్, శ్రీనివాసులు నాయక్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి భవన నిర్మాణానికి భూమిపూజ

విశాలాంధ్ర- రామాపురం : మండలంలోని నల్లగుట్టపల్లి పంచాయతీ కర్ణపు వాండ్ల పల్లెలో సోమవారం నాడు నేడు కింద మంజూరైన అంగనవాడి నూతన భవనానికి లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణపు విశ్వనాథరెడ్డి జెడ్పిటిసి మాసన్న వెంకటరమణతో కలిసి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నాడు నేడు కార్యక్రమం బృహత్తర కార్యక్రమం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాగభూషణ్ రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి సుధాకర్ రెడ్డి అంగన్వాడి కార్యకర్త కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

పంచాయితీ అభివృద్ధికి తోడ్పడండి : సర్పంచ్

విశాలాంధ్ర-నందలూరు : మండలంలోని నాగిరెడ్డిపల్లె పంచాయితీలోని స్థానిక ప్రజలు తమ ఇళ్ళ, కుళాయి పన్నులను సకాలంలో చెల్లించాలని నాగిరెడ్డిపలెల& మేజర్ గ్రామపంచాయితీ సర్పంచ్ జంబు సూర్యనారాయణ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయితీ ప్రజలు సకాలంలో తమ ఇంటి, కుళాయి పన్నులు చెల్లించి పంచాయితీ అభివృద్ధికి తోడ్పాటునందించాలన్నారు. అక్రమ కుళాయి కనెక్షన్లు కలిగిన గృహ యజమానులు వెంటనే డిపాజిట్ చెల్లించి క్రమబద్ధీకరించుకోవాలని, అనుమతి లేకుండా నిర్మించిన గృహ యజమానుల వారి గృహాలకు అనుమతులు పొందవలసినదిగా తెలిపారు. అక్రమ కుళాయి కనెక్షన్లు, అనుమతి లేని ఇంటి నిర్మాణ యజమానులు ఈ నెల ఆఖరిలోగా డిపాజిట్‌లను చెల్లించాలని, లేనియెడల చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఘనంగా నెహ్రూ జయంతి

విశాలాంధ్ర- నందలూరు : మండలంలోని మహాత్మా జ్యోతిరావు పూలే పాఠశాల ప్రిన్సిపల్ మౌనిక ఆధ్వర్యంలో ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ పుట్టినరోజు వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి మేడా విజయ భాస్కర రెడ్డి హాజరై చాచా చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనాటి బాలులే రేపటి పౌరులని, వారే దేశానికి వెన్నుముక లాంటివారన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు దేశ సేవ యొక్క ఔన్నత్యాన్ని చాటి చెప్పే సాంస్కృతిక నాటికలను భరతనాట్యము, వివిధ రకాలైన వినోద కార్యక్రమాలను, వ్యాస రచన, చిత్ర లేఖన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి మండల పరిషత్ అధ్యక్షులు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి సీనియర్ లీడర్ సుబ్బారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యువజన విభాగం, నడివీధి సుధాకర్ మండల కోఆప్షన్ సభ్యులు తదితర బీసీ హాస్టల్ ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

మైనింగ్ లీజును రద్దుచేసి రైతాంగాన్ని ఆదుకోవాలి

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య సుండుపల్లె మడితాడు గ్రామ పంచాయతీ వానరాచపల్లి సమీపంలో ఎనుముబండ వద్ద మైనింగ్ నిర్వహించేందుకు ఇచ్చిన లీజును రద్దుచేసి రైతాంగాన్ని ఆదుకోవాలని సోమవారం కలెక్టర్ గిరిశాకు జనసేన భాజపా నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కాపు సంక్షేమ సేన, జనసేన మహిళ అధ్యక్షురాలు రెడ్డి రాణి, భాజపా మండల అధ్యక్షుడు జగదీష్, జనసేన నాయకులు ఒంటేరు రాజా, బిజెపి నాయకులు వెంకట్రామ రాజులు మాట్లాడుతూ అడ్డగోలుగా అన్యాయంగా రైతులను మోసం చేసి ఏకపక్షంగా గ్రామసభ నిర్వహించినట్లు 289/1సర్వే నెంబర్లులో, 2.680 హెక్టార్లు కేటాయించారు. ఆ మైనింగ్ లీజుకి ఇచ్చిన ప్రదేశంలో ఎక్కడే గాని వ్యవసాయానికి సంబంధించిన భూమి లేనట్లు చెట్లు బావులు లేనట్లు వక్రీకరించి ఒక వ్యక్తి ప్రయోజనాల కోసం వందల మంది రైతుల నోట్లో విషం వేస్తారా అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. మైనింగ్ చేసేందుకు అక్రమ నిర్మాణాలు చేస్తూ ఉంటే అడ్డుకునేందుకు వెళ్లిన రైతులను సైతం భయభ్రాంతులను చేసే పరిస్థితి ఉందని వారు తెలియపరిచారు. అక్కడ మైనింగ్ జరిగితే రైతులు చుట్టుపక్కల గ్రామస్తులకు తీవ్ర నష్టం జరిగే ప్రమాదం పొంచి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరాజు రైతులు పాల్గొన్నారు.

గోల్డెన్ వ్యాలీలో ఘనంగా బాలల దినోత్సవం

విశాలాంధ్ర - కురబలకోట : కురబలకోట మండలం, అంగళ్లు సమీపంలో గల గోల్డెన్ వ్యాలీ విద్యా సంస్థలోని సి.బి.యస్.ఈ మోడల్ హైస్కూల్ నందు బాలల దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ 133వ జన్మదినాన్ని పురస్కరించుకుని గోల్డెన్ వ్యాలీ విద్యా సంస్థలోని సీ.బి.యస్.ఈ మోడల్ హై స్కూల్ నందు బాలల దినోత్సవాన్ని విద్యార్థులు,ఉపాధ్యాయులు, సిబ్బంది మధ్య ఆట, పాటలతో ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా విద్యార్థులకు, ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి బహుమతులు అందజేశారు. విద్యార్థులకు జ్ఞానమే కాకుండా ఇతరేతర కార్యక్రమాల నందు పాల్గొన్నాలని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో గోల్డెన్ వ్యాలీ విద్యా సంస్థల అధినేత యస్.వి.రమణా రెడ్డి,పాఠశాల ప్రిన్సిపాల్ కె.వి.రమణ, ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

వైసీపీ యువనాయకున్ని పరమాశించిన ఏపీడియంసి హరీష్ రెడ్డి

విశాలాంధ్ర- పీలేరు: పీలేరు పట్టణ వైసీపీ యువ నాయకుడు చందుని ఏపీడి యంసి డైరెక్టర్ హరీష్ రెడ్డి పరమాశిం చారు.పెద్దిరెడ్డి కుటుంబానికి నమ్మినబంటు, ఎంపీ మిథున్ రెడ్డికి ముఖ్య అనుచరుల వైస్సార్ కాంగ్రెస్ పార్టీకి కృషిచేసిన యువ నాయకుడు. ఇటీవల చందుకు గుండెపోటు రావడంతో తిరుపతిలోని ఓప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స అనంతరం పీలేరులోని తనస్వగృహానికి చేరుకున్న సమాచారం తెలుసుకున్న ఏపీడియంసిడైరెక్టర్ హరీష్ రెడ్డివెళ్లి పరమాశించారు. చందుకుతాము అన్నివిధాలా ఆదుకుంటామని తెలిపారు. హరీష్ రెడ్డితోపాటు వైసీపీ నాయకులు సుంకర చక్రధర్ (చక్రి),కాలనీ చిన్న, మధుసూదన్ రెడ్డి, పాల్గొన్నారు.

మాకు ఎలాంటి సంబంధం లేదు: ఎంపీపీ

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లి : మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి కేసులకు మాకు ఎలాంటి సంబంధం లేదని ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన స్వగృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితుల భూములు మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి భూములు పక్క పక్కనే ఉన్నాయన్నారు. వారిరువురి మధ్య ఏమి జరిగిందో మాకు తెలియదని, శివ నారాయణ తన భూమి తన కుటుంబ సభ్యులు తమ వద్దకు వెళ్లి గట్లు జరుపుతున్నారనే ఉద్దేశంతో రమేష్ కుమార్ రెడ్డి శివ నారాయణ మాట్లాడుకున్న విషయంపై దళితుడైన శివ నారాయణకు తన భూములను ఆక్రమించుకొని అక్రమంగా గట్లు వేస్తున్నారన్న కారణంగా రమేష్ రెడ్డిని ప్రశ్నిస్తే తన అనుచరులు తిట్టడం కొట్టడం జరిగిందన్నారు. శివ నారాయణ రమేష్ రెడ్డి ఆయన అనుచరులపై కేసు పెట్టారని ఆ కేసులకు మాకు ఎలాంటి సంబంధం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రెడ్డయ్య, కోఆప్షన్ మెంబర్ సయ్యద్ అమీర్ మార్కెట్ వైస్ చైర్మన్ షాజహాన్ మండల ఉపాధ్యక్షుడు సమరసింహారెడ్డి, సర్పంచ్ వెంకటనారాయణరెడ్డి, నాగిరెడ్డి, ఎంపీటీసీలు లక్ష్మీనారాయణ, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

దళితులకు ప్రభుత్వ భూమిని పంపిణీ చేయాలి

- సీపీఐ, బీకేఎంయు ఆధ్వర్యంలో నిరసన

విశాలాంధ్ర - మదనపల్లె : రాష్ట్ర ప్రభుత్వం 8వ విడత భూపంపిణీ నిర్వహించాలని సిపిఐ, బికెయంయు ఆధ్వర్యంలో స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు టి.కృష్ణప్ప మాట్లాడుతూ గత పది సంవత్సరాల క్రితం భూమి లేని నిరుపేదలకు వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు భూ పంపిణీ నిర్వహించి పేదలందరికీ వ్యవసాయ భూములు ఇచ్చారని,ఈ పది సంవత్సరాలలో టిడిపి,వైసిపి ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. వైసిపి ప్రభుత్వం గత సంవత్సరం రోజులుగా రీసర్వేలు నిర్వహించి ప్రభుత్వ భూమిని గుర్తిస్తున్నారని, ఆ భూమిని ఆ ప్రాంతంలో ఉన్న దళిత,గిరిజన వ్యవసాయ కూలీలకు పంచాలని డిమాండ్ చేశారు. అందులో భాగంగానే మదనపల్లి నియోజకవర్గంలో సిటియం దగ్గర గంగమ్మ కొండ ప్రాంతంలో గతకొన్ని సంవత్సరాలుగా యానాదుల చదును చేసి వ్యవసాయం చేస్తున్నారని, ఆభూమిని భూపంపిణీ ద్వారా యనాధులకు పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి భూమి లేని నిరుపేదలకు వ్యవసాయ భూములను పంచాలని,8వ విడత భూపంపిణీ నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కె.మురళి, సిద్దన్న, కాటయ్య, ప్రసాద్, నవీన్,బ్రహ్మయ్య పాల్గొన్నారు.

ఎర్రచందనం దుంగలు స్వాధీనం

ముగ్గురు స్మగ్లర్లు అరెస్ట్

విశాలాంధ్ర-రామాపు రం : మండలంలోని గువ్వల చెరువు తూర్పు బీట్‌లో 7 ఎర్రచందనం దుంగలు తరలిస్తున్న ముగ్గురు ఎర్రచందనం స్మగ్లర్లను అరెస్ట్ చేసినట్లు రాయచోటి ఫారెస్ట్ డిఆర్ఓ రవిశంకర్ తెలిపారు. మండల పరిధిలోని పాలకొండలో గువ్వలచెరువు తూర్పు బీట్లో కర కట్టవా వద్ద ఏడు ఎర్రచందనందుంగలను ముగ్గురు స్మగ్లర్లు ఎర్రచనం తరలిస్తుండగా డిఆర్ఓ ఇంచార్జ్ రేంజ్ ఆఫీసర్ రఘు శంకర్ ఆధ్వర్యంలో దాడి చేసి స్మగ్లర్లను అదుపులోకి తీసుకొని విచారించగా తమిళనాడుకు చెందిన శంకర్ పరమశివం రామన్ పొన్ను స్వామిగా పేర్లు తెలిపారు. ఈ మేరకు వీరిపై కేసు నమోదు చేశారు. దాడిలో ఫారెస్ట్ అధికారులు రెడ్డప్ప మహబాషా గాయత్రి హర్షవర్ధన్ రెడ్డి ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు.

బాలల దినోత్సవంలో ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి రూరల్ మండలం కంచం పల్లె ప్రాథమిక పాఠశాలలో సోమవా రం జరిగిన బాలల దినోత్సవంలో ఎం ఎల్ ఏ గడికోట శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి విద్యార్థులకు శ్రీకాంత్ రెడ్డి బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ నేటి బాలలే బాలలే రేపటి పౌరులు అన్న మన పెద్దవారి మాటలు అక్షర సత్యం అని, మాజీ ప్రధాని జవహర్ లాల్నెహ్రూ ఆశయాలకు అనుగుణంగా బాగా చదివి మంచి పౌరులు గాను, గొప్ప గొప్ప ఉద్యోగాలను సాధించి, వెనుక బడిన మన రాయచోటి ప్రాంతాన్ని అభివృద్ధి చేయుటకు కృషి చేయాలని పిల్లలకు సూచించారు. అంతేకాకుండా ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో కార్పోరేట్ విద్యాసంస్థలకు దీటుగా నాడు నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలలను తీర్చిదిద్ది, అర్హత అనుభవం గల ఉపాధ్యాయులతో విద్య నేర్పిస్తున్న సీఎం వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి కృషి స్లాఘ నీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి పోలు సుబ్బారెడ్డి , మండల బిసి నాయకులు పల్లపు రమేష్ , దివాన్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు రాణెమ్మ ,రెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు.. ప్రజల సుఖ సంతోషాలే ప్రభుత్వ ధ్యేయం

- గడప గడప కు మన ప్రభుత్వంలో ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అభివృద్ధి ,సంక్షేమం రెండు కళ్ళుగా,ప్రజల సుఖ సంతోషాలే ధ్యేయంగా జగనన్న పాలన సాగుతోందని వైఎస్ఆర్ సిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఉదయం 6.30 గంటలకే మాధవరం2 సచివాలయ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రారంభించారు. చెర్లోపల్లె,తుమ్మగింజల పల్లె, జురుకు వాండ్లపల్లె, వడ్డెపల్లె, కాలనీ,ఎగువ కంచరపల్లె, పాలవాండ్లపల్లె, వెంకటాపురం,కొండక్రిందపల్లె,కాటినేనివాండ్లపల్లె,దిగువ కంచరపల్లెలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ప్రతి ఇంటి గడపకు శ్రీకాంత్ రెడ్డి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలుకరిస్తూ, సమస్యలపై ఆరా తీస్తూ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని ప్రజలనడిగి తెలుసుకున్నారు. శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికే గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. గడప గడపనా ప్రజలు శ్రీకాంత్ రెడ్డి ఎదుట సంతృప్తి వ్యక్తం చేశారు.ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు లబ్ది అందడం పై ప్రజలు సంతోషం వ్యక్తం చేసి, సీఎం జగన్ , ఎంఎల్ఏ శ్రీకాంత్, ఎంపి మిథున్ లకుప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఓ వైపు జోరుగా వర్షం కురుస్తున్నా ఏమాత్రం పట్టించుకోకుండా శ్రీకాంత్ రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించడం విశేషం.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి పోలు సుబ్బారెడ్డి,జెడ్ పి టి సి వెంకటేశ్వర రెడ్డి, మండల బిసి నాయకులు పల్లపు రమేష్, ఈ ఓ పి ఆర్ డి సురేష్, దివాన్, గంగిరెడ్డి, రమేష్ రెడ్డి, కసిరెడ్డి వెంకట నరసింహా రెడ్డి, రాజారెడ్డి, జయరామిరెడ్డి, రామమోహన్ రెడ్డి, ఎంపిటిసి విశ్వనాధ నాయుడు పాల్గొన్నారు.

ఘనంగా ప్రారంభమైన జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర - మదనపల్లె రూరల్ : పట్టణంలోని స్థానిక గ్రంథాలయ శాఖలో సోమవారం 55వ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభమ య్యాయి. విశ్రాంత అధ్యాపకులు బి.రెడ్డప్ప అధ్యక్షతన,గ్రంథాలయ అధికారి వసంత కుమారి పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలరు ఎం.లత సుధాకర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సభికులను,హైస్కూల్ బాల బాలికలను ఉద్దేశించి రచయిత టీఎస్ఏ కృష్ణమూర్తి గ్రంథాలయ వారోత్సవాల ప్రాశస్త్యం, నెహ్రూ జీవన గమనం మొదలైన విషయాలను గూర్చి ప్రసంగించారు.పోలీసు శాఖ ఉద్యోగి , మిమిక్రీ ఆర్టిస్ట్ అయిన డి.జి.రామ్మూర్తి పిల్లలకు విద్యా విషయాలను నిర్దేశిస్తూ మంచి కవిత్వాంశతో ప్రసంగించారు.బీటీ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణమూర్తి గ్రంథాలయానికి వచ్చు కళాశాల విద్యార్థుల కోసం గ్రూప్ కోర్సులకు సంబంధించిన మంచి పుస్తకాలు తెప్పించి గ్రంథాలయంలో ఉంచవలసిందిగా కోరుతూ రూ.50 వేలు చెక్కును సభా ముఖంగా గ్రంథాలయ అధికారి వసంత కుమారికి అందజేసి ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో రచయితలు లింగాల యుగంధర్,వి.ఎం.నాగరాజు,గొల్లపూడి తిరుపతిరావు,కె.వెంకటరమణ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.ఎస్ఎల్ వి హైస్కూల్ పాఠశాల కరస్పాండెంట్, టీచర్లు, విద్యార్థినీ విద్యార్థులు,పాఠకులు పాల్గొన్నారు.

కార్తీక మాసం సందర్భంగా అన్నదానం

విశాలాంధ్ర-చిట్వేలి : మండలంలోని స్థానిక సోమేశ్వర స్వామి దేవస్థానం నందు భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవస్థానం నందు నక్కపల్లి శివాలయం గుండాలకొన శ్రీ కర్కటేశ్వరస్వామి దేవస్థానం నందు ఇతర శివాలయాలు కార్తీక సోమవారం సంధర్భంగా స్వామి అమ్మవార్లకు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం అమ్మవారికి గాజులు అలంకారము ప్రత్యేక పూజలు అలంకారాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్తీక దీపాలు వెలిగించి కాయ కర్పూరం సమర్పించి నేతితో దీపం వెలిగించి తమ మొక్కులు తీర్చుకున్నారు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సంధర్భంగా భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శివాలయాలు శివనామ స్మరణతో మారుమోగాయి.

జాతీయ సాహస శిక్షణా శిబిరానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర -రాజంపేట: జాతీయ సాహస శిక్షణా శిబిరానికి రాజంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల యన్.యస్.యస్. కోఆర్డినేటర్ డాక్టర్ యల్. రాజమోహన్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. యోగివేమన యూనివర్సిటీ పరిదిలోని డిగ్రీ కళాశాలల నుండి పదిమందిని ఎంపిక చేయగా వారిలో ప్రభుత్వ కళాశాల, రాజంపేట నుండి యన్.యస్.యస్ విద్యార్థులు సెకండ్ బి.యస్.సి. యం.పి.సి.యస్. నుండి అంజాద్, సెకండ్ బి.ఎ. నుండి వెంకట సుబ్బమ్మ అను విద్యార్థులు ఎంపికైనట్లు వారు తెలిపారు. ఈ క్యాంపు హిమాచల్ ప్రదేశ్ లోని సిమ్లా జిల్లాలో నవంబర్ 15 నుండి 24 తేదీవరకు సిమ్లా లోని హై ఆల్టిట్యూడ్ ట్రెక్కింగ్ అండ్ స్కైయింగ్ సెంటర్ అధ్వర్యంలో జరుగుతుందన్నారు. ఈ క్యాంపుకు ఎంపికైన విద్యార్థులకు ప్రిన్సిపాల్ డాక్టర్ పురుషోత్తమ్ అభినందనలు తెలిపారు.

ఆర్ఆర్‌పై అట్రాసిటీ కేసు అన్యాయం: టీడీపీ

విశాలాంధ్ర - రామాపురం : టిడిపి ఇంచార్జ్ ఆర్ రమేష్ కుమార్ రెడ్డి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టడం అన్యాయమని మండల టీడీపీ నాయకుడు గడికోట విజయ భాస్కర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లా డుతూ రాజగోపాల్ రెడ్డి హయాం నుండి దళితుల పట్ల ఆప్యాయత అనురాగాలతో ఉండే కుటుంబం ఆర్ఆర్ కుటుంబం అన్నారు. లక్కిరెడ్డిపల్లి చుట్టుపక్కల ఉన్న దళిత కుటుం బాలకు ఇళ్ల నిర్మాణానికి తమ సొంత భూములు ఇచ్చిన కుటుంబమని అన్నారు. బూడిదగుంటపల్లి దళితులు తమ గ్రామం బాగాలేదని భయాందోళన తో గ్రామ వదిలి వెళుతున్న సమయంలో వారికి తమ భూముల్లో ఇళ్ల స్థలాలు ఇచ్చి ఆదుకున్న రమేష్ రెడ్డి పై ఎస్సీ ఎస్టీ లాంటి తప్పుడు కేసులు బనాయించడం తగదన్నారు. తప్పుడు కేసులతో టిడిపి నాయకులను బెదిరించలేరని రాబోవు రోజుల్లో తగు మూల్యం చెల్లించుకోబోతుందని హెచ్చరించారు. ఆయన వెంట టిడిపి నాయకులు గడికోట అనంత పద్మనాభ రెడ్డి, అన్నయ్య, బీసీ నాయకులు ప్రభాకర్, రమణ, టిడిపి కాపు నాయకులు ఆది శ్రీనివాసులు , బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

నేటి బాలురే రేపటి నవభారత నిర్మాతలు

విశాలాంధ్ర - రామాపురం : నేటి బాలురే రేపటి నవభారత నిర్మాతలని ఎంఈఓ రామకృష్ణుడు అన్నారు. మండలంలోని సరస్వతి పల్లె మండల ప్రజా పరిషత్ పాఠశా లలో తో పాటు పలు పాఠశాలల్లో సోమవారం ఆయన బాలల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పండిట్ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ భారతదేశ మొదటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ కు పిల్లలంటే ఎంతో మక్కువ అని అందుకోసం ఆయన పుట్టిన రోజున నవంబర్ 14న బాలల దినోత్సవం గా జరుపుకుంటున్నామన్నారు. దేశానికి నేటి బాలురే భవిష్యత్తు పునాదులని నెహ్రూ అనేవారు ఉన్నారు. ప్రధానమంత్రిగా సమయం దొరికినప్పుడల్లా పిల్లలతో ఉత్సాహంగా పాల్గొనేవారు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నాగభూషణ్ రెడ్డి రమేష్ రెడ్డి శివశంకర్ రెడ్డి పాల్గున రెడ్డి స్కూల్ కమిటీ చైర్మన్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా గ్రంథాలయాల వారోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-నందలూరు : మండలంలోని నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామపంచాయితీలోని గ్రంథాలయంలో గ్రంథాల యాధికారి రవిశంకర్ రాజు ఆధ్వర్యంలో గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించారు. ఈసందర్భంగా సోమవారం చాచా నెహ్రూ జన్మదిన సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల 14 నుండి 20 వ తేది వరకు గ్రంథాలయాల వారోత్సవాలు జరుపుతామని అన్నారు. ఈ నెల 17 వ తేది విద్యార్థులకు వ్యాసరచన, ముగ్గులు, చిత్ర లేఖన పోటీలను స్థానిక పోస్ట్‌మాష్టారు ప్రశాంత్ ఆధ్వర్యంలో నిర్వహించునని అన్నారు. చివరిరోజైన 20 వ తేది పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతి ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠకులు ఫణీంద్ర, ఫైజుల్లా, రవి, రాములు పాల్గొన్నారు.

మంచి నడవడికే విద్యార్థుల అభివృద్ధికి నాంది

విశాలాంధ్ర -రాయచోటి టౌన్:చిన్న వయసు నుంచే మంచి నడవడిక అలవర్చుకోవడం వలన విద్యార్థుల అభివృద్ధికి నాంది పలుకుతుందని ప్రధానోపాధ్యాయులు కొండూరు శ్రీనివాసరాజు తెలిపారు. సోమవారంపట్టణంలోని నేతాజీ సర్కిల్ వద్ద వున్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని బాలల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరాజు మాట్లాడుతూ పిల్లలు చిన్నప్పటి నుంచి మంచి అలవాట్లను అలవర్చుకుంటేనే పెద్దయ్యాక గొప్ప లక్ష్యాలను సాధించగలుగు తారన్నారు. పిల్లలు గొప్పగా, అద్భుతంగా ఎదిగే అవకాశాన్ని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో పాటు సమాజం కూడా కల్పించాలన్నారు. పిల్లలకేది ఇష్టమో తెలుసుకొని ఆ దిశగా వారిని ప్రోత్సహించాలని ఆకాంక్షించారు. చెడు మార్గంలో పయనించకుండా పిల్లల కదలికలపై తల్లిదండ్రులు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. అనంతరం లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు ను అందుకున్న ఉర్దూ ఉపాధ్యాయుడు షేక్ మొహమ్మద్ హాషిం ను పాఠశాల సిబ్బంది సత్కరించారు. అవార్డు గ్రహీత హాషీం మాట్లాడుతూ ఈ అవార్డు రావటం ఆనందదాయకమని, తన బాధ్యత మరింత పెరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పటిష్ట విధానంతో ధాన్యం సేకరణ కొనసాగాలి

- అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఎంఎస్పీ కంటే తక్కువ ధరకు ధాన్యం అమ్ముకోవాల్సి వచ్చిందనే మాట ఎక్కడా రాకూడదని, అత్యంత పటిష్ట విధానంతో ధాన్యం సేకరణ కొనసాగాలని అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం విజయవాడ నుంచి వ్యవసాయ శాఖ స్పెషల్ సీఎస్ పూనమ్ మాలకొండయ్య వరి ధాన్యం సేకరణ 2022-23 పై వ్యవసాయశాఖ కమిషనర్ సీహెచ్.హరికిరణ్, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ వీసీ అండ్ ఎండీ జి. వీరపాండియాన్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ లు, జేసిలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అన్నమయ్య జిల్లా కలెక్టరేట్‌లోని మినీ విసి హాల్ నుంచి జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్, జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారీయా, డీఎస్ఓ, సివిల్ సప్లయిస్ డీఎం, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యం సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. వరి పంట కోత దశకు వచ్చిందని, వర్షాకాలం నేపథ్యంలో రైతులకు అవసరమైన పరికరాలు, గోతాలను సిద్ధంగా ఉంచుకొనేల చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతిరోజూ ఏ ఊరి నుంచి ఎంత ధాన్యం వస్తుందనే సమాచారాన్ని అంచనా వేయాలన్నారు. ప్రభుత్వ మద్దతు ధర కంటే తక్కువకు ఎట్టి పరిస్థితులలోనూ కొనుగోలు చేయరాదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా కొనుగోళ్లు జరిపితే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

రవీంద్ర భారతి కార్పొరేట్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-రాయచోటి రూరల్ : పట్టణంలోని రవీంద్ర భారతి కార్పొరేట్ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శెట్టిపల్లి సాయికుమార్ కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విధించిన నిబంధనలకు వ్యతిరేకంగా ఫీజులు మొదలుకొని విద్యార్థులకు విద్యాలయంలో ఏర్పాటు చేయవలసిన మౌలిక వసతులు మరియు క్వాలిఫైడ్ బోధనా సిబ్బంది వరకు ప్రతి విషయంలోను లోపభూయిష్టంగా వ్యవహరిస్తున్నారన్నారు.ఈ స్కూలు పక్కనే టెలిఫోన్ టవర్ ఉన్నకారణంగా అందులో నుండి వెలువడే రేడియేషన్ తరంగాలు మూలంగా అధిక మొత్తంలో ఉష్ణోగ్రత నెలకొని స్కూల్లోనే విద్యార్థులు వివిధ అనారోగ్య సమస్యల బారినపడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. కలెక్టర్ అధికారికి అందించిన ఫిర్యాదు లోని పై అంశాలన్నింటినీ పరిశీలించి విద్యార్థులను ఆర్థికంగానే కాకుండా వారి బంగారు భవిష్యత్తును కాపాడాలని వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు.

సంఘంగా ఏర్పడితేనే భవిష్యత్తులో వ్యవసాయానికి ఊతం

విశాలాంధ్ర-పీలేరు: రైతులందరూ సంఘటితమై ఉత్పత్తిదారుల సంఘంగా ఏర్పడితేనే భవిష్యత్తులో ప్రభుత్వ సబ్సిడీలు ప్రోత్సాహకాలు లభ్యమవుతాయని అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు బోధిషా వలి పేర్కొన్నారు. మామిడిలో రైతు ఉత్పత్తి దారుల సంఘ ఆవశ్యకత - భవిష్యత్తు అవకాశాలు అన్న అంశంపై సోమవారం పీలేరులోని సిసిడి స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో మామిడి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునిక పోకడలలో ఉత్పత్తిదారుల సంఘం ప్రధానమైనదని, ఒక గ్రామంలో గాని ఒక పంట వేసే రైతులందరినీ ఏకం చేసి ఉత్పత్తిదారుల సంఘం ఏర్పాటు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తలపోస్తున్నాయని వివరించారు. ప్రస్తుతం ప్రభుత్వాలు రైతులకు వ్యక్తిగతంగా ఇస్తున్న సబ్సిడీలు ప్రోత్సాహకాలను ఇకపై ఉత్పత్తిదారుల సంఘంగా ఏర్పడిన రైతులకే ఇచ్చే ఆలోచన కూడా చేస్తున్నాయన్నారు. వ్యవసాయ రంగంలోని ఊహించని పరిణామాలను రైతులు సమర్థవంతంగా ఎదుర్కోవడమే కాకుండా సామూహికంగా పంటలు వేస్తే సాగు పెట్టుబడి కూడా గణనీయంగా తగ్గించవచ్చునని తెలిపారు. పంట చేతికొచ్చిన తర్వాత కూడా రైతులందరూ ఏకమై తమకు కావలసిన ధర సంపాదించుకోవచ్చునని, ఉత్పత్తిదారుల సంఘాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సబ్సిడీలు , పథకాలు వర్తింపజేస్తున్నాయన్నారు. రైతులందరూ ఈ విషయాలను అవగాహన చేసుకుని ఉత్పత్తిదారుల సంఘాలుగా ఏర్పడాలన్నారు. అనంతరం ఉత్పత్తిదారుల సంఘాలకు కవిత్వాలు కల్పిస్తున్న పథకాలు సంఘంగా ఏర్పడేందుకు పాటించవలసిన నియమ నిబంధనలను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పీలేరు హెచ్ ఓ సుకుమార్, బాలాజీ ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీనివాసులు నాయుడు, సి సి డి పిఎం భాస్కర్ రెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి సభ్యుడు రత్నశేఖర్ రెడ్డి , రైతులు పాల్గొన్నారు.

రెడ్డి డెవలప్మెంట్ సొసైటీ ఎన్ఆర్ఐ కన్వీనర్‌గా మల్లికార్జున్ రెడ్డి

విశాలాంధ్ర - సుండుపల్లె : కువైట్ ఎన్ఆర్ఐ రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షుడిగా సుండుపల్లె మండలం మాన్యం వారిపల్లికు చెందిన కొమ్మూరి మల్లికార్జున్ రెడ్డిని ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలను అప్పగించిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రెడ్డి కమ్యూనిటీ సొసైటీలో అందర్నీ కలుపుకుని ఇతర రెడ్డి సంఘాలతో కలిసి క్రమశిక్షణతో పనిచేసే రెడ్డి సమ్మిళిత అభివృద్ధికి చేస్తానని ఒక ప్రకటనలో తెలిపారు.

ద్వితీయ బహుమతి సాధించిన భవన్ వర్మ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పనితీరును సులభ కాంప్లెక్స్ ద్వారా వివరిస్తూ లక్ష్య సాధన దిశగా సైన్స్ లో మేధాశక్తి వెలికి తీసి కొండూరు భవన్ వర్మ ద్వితీయ బహుమతి సాధించి అన్నమయ్య జిల్లాలో చరిత్ర సృష్టించాడు. తిరుపతి సైన్స్ సెంటర్ లో సోమవారం పండిట్ జవహర్ లాల్ నెహ్రు 133వ జయంతి సంద ర్భంగా నిర్వహించిన సైన్స్ ప్రదర్శనలో తన శక్తియుక్తులను ఉపయోగించి బహుమతి సాధించాడు.తిరుపతి ఇంటర్ నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లో 6 తరగతి చదువుతున్నాడు. విద్యార్థి దశలోనే కొండూరు భవన్ వర్మ సైన్స్ పరిశోధన పట్ల పట్టువదలని విక్రమార్కుడు లా అత్యంత దృష్టి పెట్టి పట్టు సాధించాడు. బహుమతిసాధన వెనుక ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల పాత్ర కీలకం,భవన్ వర్మ విద్యార్థి తండ్రి కొండూరు సుదర్శన్ రాజు రైల్వేకోడూరు మండలం వివిఆర్ ఖండ్రిక సహకార సొసైటీ చైర్మన్‌గా పని చేస్తున్నాడు. వ్యవసాయ రైతులకు నిజాయితీగా ఎనలేని సేవలు అందించి వారి నుండి ప్రశంసలు పొందుతున్నారు. విద్యార్థి మేధాశక్తి కి మించి ఉండడం విశేషం, ఆలోచన తీరుకు పదును పెట్టాడు. తిరుపతి ఇంటర్ నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం విద్యార్థి భవన్ వర్మ కు బహుమతి అందచేసి ప్రశంసించి చప్పట్లతో ప్రత్యేకంగా అభినందించారు.

మాజీ ఎమ్మెల్యే రమేష్ రెడ్డి పై ఎస్సీ,ఎస్టీ,అట్రాసిటి కేసు అన్యాయం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: లక్కిరెడ్డిపల్లి మండలం మద్దిరేవుల గ్రామం కొత్త మాది పల్లెలో దళిత కుటుంబాల మధ్య నెలకొన్న భూ వివాద సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలంటూ సర్ది చెప్పేందుకు వెళ్లిన మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి పై వైసీపీ నేతల ప్రోత్సలంతో పోలీసులు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసును అక్రమంగా బనాయించడం అన్యాయమని టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు,రాయచోటి నియోజకవర్గ టిడిపి నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు అన్నారు.సోమవారం ఆయన రాయచోటి పట్టణంలోని గాలివీడు రోడ్డులో గల తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్రంలో అవినీతి,అరాచకాలు,అక్రమాలు ఎక్కువయ్యాయన్నారు.రాష్ట్రంలో జరుగుతున్న ప్రజా వ్యతిరేక పాలనను ప్రశ్నిస్తున్న టిడిపి నేతలే టార్గెట్ గా ఈ ప్రభుత్వం దౌర్జన్యాలు చేస్తూ పోలీసులని,సిఐడి అని అక్రమంగా కేసులు బనాయిస్తూ,దాడులకు దిగుతూ భయభ్రాంతులకు గురిచేస్తోందని ఆరోపించారు. అక్రమ కేసులతో టీడీపీ బలాన్ని,విజయాన్ని ఎవరు అడ్డుకోలేరనే విషయం వైసిపి నేతలు తెలుసుకోవాలన్నారు.దళితుల సమస్యతో ఎటువంటి సంబంధమూ లేని మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి పై వైసిపి నేతల ఒత్తిడి మేరకు పోలీసులు అక్రమంగా బనాయించిన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసును వెంటనే ఉపసంహరించుకోక పోతే నియోజవర్గ వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ చేపట్టబోయే ఆందోళనలకు,నిరసనలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని

తీపి జబ్బుతో చేదు నిజం

విశాలాంధ్ర-పీలేరు: మధు మేహం వ్యాధి గూర్చి నేర్చుకుని, జీవిత కాలం పెంచుకుందామని హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య తెలిపారు. సోమవారం ప్రపంచ మధుమేహం దినోత్సవం సందర్భంగా ,తలుపుల పి.హెచ్.సి.ప్రధాన వైద్యాధికారి రమేష్ రెడ్డి ఆదేశాల మేరకు తలుపుల, గూడరేవుపల్లి, సచివాలయంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొండయ్య మాటలాడుతుఅవగాహన కల్పిస్తూ, ప్రాథమిక దశలో వ్యాధిని గుర్తించడం కష్టమని,కొందరిలో ఒక్కోసారి లక్షణాలు కనిపించకుండానే శరీరం కొన్ని జబ్బులకు నిలయంగా మారుతుందని, అధిక దాహం,అధిక మూత్రం,నీరసం,అధిక ఆకలి,బరువు తగ్గడం,పుండ్లు మానకపోవడం,మొదలగు లక్షణాలు కనిపిస్తే షుగర్ వ్యాధి గా అనుమానించి తక్షణం వ్యాధి నిర్ధారణ నిమిత్తం వైద్యులను సంప్రదించాలని ,రక్తంలో చక్కర శాతం మోతాదు కు మించి అధికంగా ఉండడాన్ని మధుమేహం వ్యాధి అంటామని, మధుమేహ వ్యాధిగా నిపుణులు రక్త పరీక్ష ద్వారా నిర్ధారిం చినచో పాటించాల్సిన నియమ్మల్లో పరిమితంగా భుజించడం,తీపి పదార్థాలు తీసుకోక పోవడం, శారీరక శ్రమతో పాటు, బరువును అదుపులో ఉంచుకోవాలని,వత్తిడికి లోను కాకుండా, ధూమపానం, మద్యపానం చేయకుండా, మధుమేహాన్ని ఆపుదాం, జీవితకాలం పెంచుకుందామని కొండయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో పి.హెచ్.యన్. వెంకట సుబ్బమ్మ, పర్యవేక్షకులు కృష్ణయ్య, సెక్రటర్లు, సి.హెచ్.ఓ.లావణ్య, నాగవేణి, ఆశా కార్యకర్తలు, వాలంటరీలు ప్రజలు పాల్గొన్నారు.

వెలుగులో ఘనంగా బాలల దినోత్సవం

విశాలాంధ్ర - మదనపల్లె : మండలం, కోళ్లబైలు పంచాయితీ అమ్మ చెరువు మిట్ట నందు గల వెలుగు ప్రత్యేక పాఠశాల నందు బాలల దినోత్సవం వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహిం చుకున్నారు. బాలల దినోత్సవం సందర్భంగా చాచా నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వెలుగు సిబ్బంది అయిన కళావతి ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ లీనాకుమారి, రాధమ్మని,సోషల్ వర్కర్ యం.గీతని ఆహ్వానించగా దివ్యాంగులు పుష్పాలతో స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో కళావతి,వెలుగు ప్రిన్సిపాల్ లీనాకుమారి, సోషల్ వర్కర్ యం.గీత,పిల్లలందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం దివ్యాంగులు నృత్య ప్రదర్శనాలతో అలరించారు. పిల్లలకు చాక్లెట్స్ పంచిపెట్టారు.ఈ కార్యక్ర మంలో కళావతి,ప్రిన్సిపాల్ లీనాకుమారి,సోషల్ వర్కర్ యం.గీత,వెలుగు సిబ్బంది,చిన్నారులు పాల్గొన్నారు.

రేపటి నవసమాజ నిర్మాతలు..నేటి బాలలు: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: నేటి బాలలే రేపటి నవసమాజ నిర్మాతలని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ ఏ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.దేశ స్వాతంత్ర్యం కోసం విశేష కృషిచేటడంతో పాటు స్వాతంత్ర్యానంతరం మొట్టమొదటి దేశ ప్రధానిగా పురోగమనం వైపు నడిపించడంలోనూ,ప్రపంచంలో గొప్పదేశంగా భారత్ ఎదగడానికి నెహ్రూ గారు చూపిన దార్శినికత, ఉదాత్త భావాలు ప్రతి ఒక్కరికీ మార్గానిర్దేశకాలన్నారు.దేశానికి ఒక దశ ,దిశను చూపిన నెహ్రూ ఆశయ సాధనకు ,భావితరాల భవిష్యత్తే లక్ష్యంగా కలసికట్టుగా అందరం కృషి చేద్దామన్నారు. చిన్నారులే దేశానికి వెలకట్టలేని ఆస్తి.. తల్లిదండ్రుల ఆశలకు ప్రతిరూపాలు వారు ..ఆ చిన్నారులకు మనం ఇవ్వగలిగే గొప్ప బహుమతి చదువు ఒక్కటేనని తలంచి రాష్ట్రంలో విద్యాభివృద్ధికి సీఎం జగన్ విశేష కృషిచేస్తున్నారన్నారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

నెహ్రూ ను పిల్లలు ఆదర్శంగా తీసుకోవాలి

రాయచోటి టౌన్: మన దేశ తొలి ప్రధాని గా ఎనలేని సేవలు అందించిన జవహర్ లాల్ నెహ్రూ ను భావితరాల పిల్లలు ఆదర్శంగా తీసుకొని మెలగాలని వైద్యులు బయారెడ్డి, మహేశ్వర రాజు లు పేర్కొన్నారు.లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ అధ్యక్షులు లయన్ షేక్ మహమ్మద్ ఆధ్వర్యంలో పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం పురస్కరించుకొని సోమవారం పట్టణంలోని సన్ రైస్ ఇంటర్నేషనల్ హైస్కూల్ నందు బాలల దినోత్సవాన్ని నిర్వహించి,జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పిల్లలకు వ్యాసరచన పోటీలు పెట్టి గెలుపొందిన వారికి మొదటి, రెండవ ,మూడవ బహుమతులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన వైద్యులు బయారెడ్డి,మహేశ్వర రాజు మాట్లాడుతూ దేశం కోసం ఎన్నో సేవలు, త్యాగాలు చేసిన నెహ్రూ జన్మించిన రోజును బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. చాచా నెహ్రూ పిల్లలను అమితంగా ఇష్టపడే వారని,భారత తొలి ప్రధాని గా ఆయన సేవలు అమోఘమన్నారు. స్వాతంత్రం రాకముందు బ్రిటిష్ పాలనలో దారుణమైన పరిస్థితులను ఎదుర్కొన్న భారతదేశాన్ని స్వాతంత్రానంతరం మొట్టమొదటి దేశ ప్రధానిగా పురోగమన వైపు నడిపించడంలో ఆయన చూపించిన దార్శనికత, ఉదాత్త భావాలు ప్రతి ఒక్కరికి మార్గాన్ని నిర్దేశిస్తాయని లయన్స్ క్లబ్ అధ్యక్షులు షేక్ మహమ్మద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సుధాకర్ రెడ్డి, చాన్ బాషా,హెడ్ మాస్టర్ రెడ్డప్ప రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏపీ ప్రయోజనాలను తాకట్టు పెట్టేసిన ముఖ్యమంత్రి జగన్: టిడిపీ

విశాలాంధ్ర - మదనపల్లె : ఏపీ ముఖ్యమంత్రి జగన్ రాష్ట్ర ప్రయోజనాలను కేంద్రానికి తాకట్టు పెట్టేసారని, ప్రధాని మోడీ రాష్ట్ర పర్యటనలో ఆయన మా బంధం పార్టీలకతీతమైందని పేర్కొనడంపై మదనపల్లి నియోజక వర్గ ఇంచార్జి దొమ్మలపాటి రమేష్ ఘాటుగా స్పందించారు. మదనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు సోమవారం పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచుల బిల్లులు వాడుకొని,వారిని చేతగాని వారిలా నిలబెట్టారన్నారు.దీంతో పల్లెల్లో పారిశుధ్యం లోపించి ప్రజలు ఇబ్బంది పడే పరిస్థితులు ఉన్నాయన్నారు.ఎస్సీలకు వైసీపీ ప్రభుత్వం మేలు చేస్తుందని చెప్పి ఎస్సీలకు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన 9700 కోట్లను పక్కదారి పట్టించేసి ఎస్సీల ఎదుగుదలకు అడ్డంకిగా మారారన్నారు.ఎవరైనా ప్రశ్నిస్తే వారిపై కేసులు పెట్టే పరిస్థితి నెలకొనడం ఎంతవరకు సమంజసమన్నారు. ప్రత్యేక హోదా,విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ,పోలవరం,రాష్ట్రంలో వున్న సమస్యలపై ప్రధానిని అడగలేకపోవటం వెనుక అంతర్యం ఏమిటని ప్రశ్నించారు.ఈ ప్రభుత్వం రాష్ట్రాన్ని అధోగతిపాలు చేస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యువ నాయకులు దొమ్మలపాటి యశశ్వి రాజ్, టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మోడెం సిద్దప్ప,బీసీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు ముసలికుంట నాగయ్య,శ్రీరామ విద్యసాగర్, ప్రభాకర్, ఐటీడీపీ నియోజకవర్గ అధ్యక్షులు కాశీ శ్రీరామ్ వాల్మీకి,ఐటీడీపీ రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు వేల్పుల వెంకటేష్ పాల్గొన్నారు.

ఎంఆర్ పిఎస్ పీలేరు నియోజకవర్గ కో-కన్వీనర్ గా వెంకటరమణ

విశాలాంధ్ర-పీలేరు: యంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం చదువుకున్న విద్యావంతులు యంఆర్ పిఎస్ ఉద్యమంలో భాగస్వామ్యం చేసి ఎస్సీ వర్గీకరణ కోసం యువత ముందుకు రావాలని యంఆర్ పిఎస్ పీలేరు నియోజక వర్గ కన్వీనర్ సంధిపాకుల ఎర్రయ్య మాదిగ ఆధ్వర్యంలో. యంఆర్ పిఎస్ ఉమ్మ డి చిత్తూరు జిల్లా కన్వీనర్ దుద్దు రామకృష్ణ మాదిగ సమక్షంలో యంఆర్ పిఎస్ పీలేరు నియోజకవర్గ కో-కన్వీనర్ గా అమరాల వెంకటరమణ మాదిగను ఎన్నుకోవడం జరిగింది. అమరాల వెంకటరమణ మాదిగ మాట్లాడుతూ యంఆర్ పిఎస్ పీలేరు నియోజకవర్గ కో-కన్వీనర్ గా నియమించినందుకు జిల్లా, రాష్ట్ర నాయకత్వానికి ధన్య వాదాలు తెలుపుతు ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జాతి భవిష్యత్తు కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

పారామెడికల్ ఉద్యోగుల వెంటనే రెగ్యులర్ చేయాలి



విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఏపి ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ నందు గత 20 సంవత్సరాలుగా పని చేస్తున్న డియస్సి కాంట్రాక్టు పారామెడికల్ ఉద్యోగులను వైయస్సార్ సిపి ఎన్నికల మేనిఫెస్టో 2019 హామీ మేరకు వెంటనే రెగ్యులర్ చేయాలని ఏపి డియస్సి కాంట్రాక్టు పారామెడికల్ ఉద్యోగుల జేఏసీ యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి సోమవారం ఒక పత్రిక ప్రకటన ద్వారా వైయస్ జగన్మోహన్ రెడ్డి గారికి విజ్ఞప్తి చేశారు. అర్థం పర్థం లేని మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్లు (మెల్)ను రిడెప్లాయిమెంట్ ఆర్డర్ వెంటనే రద్దు చేయాలని కోరారు. ఉద్యోగులకు గాని,ప్రభుత్వానికిగాని అవసరం అనుకుంటే టీపి, డిపి మొదట ఇచ్చి తర్వాత బదిలీలు చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని 10,032 వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లీనిక్ల నందు మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ (ఫీమేల్) తోపాటు మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ (మెల్) పోస్ట్ భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ (మెల్) రెగ్యులర్ పోస్టు భర్తీకి నోటిఫికేషన్ తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 100% గ్రాస్ సాలరీ పునరుద్ధరించి వేతనాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. విధుల్లో ఉండి మరణించిన కాంట్రాక్టు పారామెడికల్ ఉద్యోగుల కుటుంబ సభ్యులకు 20 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియో ఇవ్వాలని, వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని విజ్ఞప్తి ఉద్యోగం రెగ్యులర్ కాకుండానే రిటైర్మెంట్ అయ్యిన వారికి 20 లక్షల రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.లిప్రభుత్వ మెడికల్ కాలేజీలందు శానిటరీ ఇన్స్పెక్టర్ ట్రైనింగ్ కోర్సు,రిజినల్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ట్రైనింగ్ సెంటర్ నందు మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ (మెల్))ట్రైనింగ్ కోర్సు పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. పీడర్ క్యాడర్ అయ్యిన మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ (మెల్) తోపాటు హెల్త్ సూపర్వైజర్, మల్టీ పర్పస్ హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, హెల్త్ ఎడ్యుకేటర్ లను కూడా కాపాడాలని, తద్వారా సమాజంలో వ్యాధులు నివారణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

జగనన్న కాలనీలో జనసేన నాయకుల పర్యటన

రాయచోటి టౌన్: వైసీపీ ప్రభుత్వం చేపట్టిన జగనన్న కాలనీ లలో దుస్థితి చూస్తుంటే కన్నీళ్లు తెప్పిస్తున్నాయని జనసేన పార్టీ రాయచోటి నియోజకవర్గ ఇంఛార్జి షేక్ హసన్ భాష పేర్కొన్నారు. సోమవారం జనసేన నాయకులతో కలిసి జగనన్న కాలనీలో పర్యటించినట్లు ఆయన తెలిపారు. అనంతరం హసన్ భాష మాట్లాడుతూ తమ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల ప్రకారం 3వ రోజు సోషల్ ఆడిట్ పర్యటన లో భాగంగా జగనన్న కాలనీ ని సందర్శించినట్లు తెలిపారు. పేరుకు మాత్రమే జగనన్న కాలనీ అని అక్కడ చూస్తే ఎటువంటి మౌలిక సదుపాయాలు లేవన్నారు. రోడ్లు, విద్యుత్,నీరు, ఇంటర్నెట్, బస్సు,సౌకర్యాలు లేవని ధ్వజమెత్తారు. కాలనీ పేరు అడ్డు పెట్టుకుని ఇసుకను డంపింగ్ చేసుకుని సాధారణ ప్రజలకు అధిక రేట్లకు అమ్ముకుంటున్నారని మండి పడ్డారు. జనసేన నాయకులు రామ శ్రీనివాస్ మాట్లాడుతూ వైసీపీ నాయకులు గొప్పలు చెప్పేంతగా చేతలలో కనిపించడం లేదన్నారు. జగనన్న కాలనీ పేరు మాత్రం ఆర్భాటంగా హంగులు దుద్ది పెట్టుకున్నారని,కాలనీలోని వెళ్లి చూస్తే అందుకు వ్యతిరేకంగా పనులు ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు షేక్ రియాజ్, జయరామ్, ముసిర్, అహ్మద్,ఖాసిమ్,సల్మాన్, హాబీబ్,లక్ష్మమ్మ, రాజమ్మ,శివ, పరమేస్ పాల్గొన్నారు.

నేతన్నల సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి

విశాలాంధ్ర - మదనపల్లె : చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి చేస్తున్నట్లు బిసి సంక్షేమ సంఘం చేనేత యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఓర్సు వీరభాస్కర్ స్పష్టం చేశారు.సోమవారం మదనపల్లె నియోజకవర్గం పరిధిలోని నీరుగట్టువారిపల్లె,బండమీద కమ్మ పల్లె,స్థానిక భవాని నగర్ చెందిన వెంకటరమణ అనే నేతన్నకు 50 సంవత్సరాలు పైబడడంతో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన చేనేత పింఛన్ సర్టిఫికెట్ ను ఆయన అందజేశారు.ఈ సందర్భంగా ఓర్సు వీరభాస్కర్ మాట్లాడుతూ భారత దేశంలో వ్యవసాయ రంగం తర్వాత అతి పెద్ద రంగం చేనేత రంగమని,మన దేశానికి వ్యవసాయం, చేనేత రెండు కళ్లు లాంటివన్నారు.అప్పటి కేంద్ర ప్రభుత్వం 1948వ సంవత్సరంలో పార్లమెంట్ నందు తీర్మానం చేయడం జరిగిందని,డాక్టర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో 4వ విభాగం 43 ఆర్టికల్ ప్రకారం మన దేశంలోని కుటీర పరిశ్రమల వారిని విధిగా

పోషించి,వారిని ఆర్థికంగా నిలదొక్కుకొనే విధంగా చర్యలు తీసుకొని వారి హక్కులను కాపాడాల్సిన బాధ్యత ఏ కేంద్ర ప్రభుత్వానికైనా ఉంటుందని మన రాజ్యాంగంలో పొందుపరచడం జరిగిందని గుర్తుచేశారు. అదేవిధంగా చేనేతలకు సంబంధించిన అన్ని రకాల వస్తువులపైన పన్నులు పూర్తిగా ఎత్తివేయాలని,ప్రతి సంవత్సరం బడ్జెటులో చేనేతకు ప్రత్యేకంగా రూ.10 వేల కోట్లు కేటాయించాలని,కరోనాతో మరణించిన, ఆత్మహత్యలు చేసుకున్నా చేనేత కార్మిక కుటుంబాలకు రూ.10లక్షలు ఎక్స్ గ్రేసియా అందజేసి,ఇంకా వారి న్యాయపరమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఇకపోతే చేనేత కార్మికుల సమస్యలపై ఏపీ బీసీ సంక్షేమ సంఘం చేనేత విభాగం అలుపెరగని పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.